بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక
Weekly BADAR
Qadian
www.akhbarbadrqadian.in

సంపుటి 6
సంచిక 23
వార్షిక చందా 575/-రూ॥

10 జూన్, 2021 క్రీ, శ.   10 ఎహసాన్ 1400 హి, శ.
28 షవ్వాల్ 1442 హి, ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یَّھۡدِیۡ بِہِ اللّٰہُ مَنِ اتَّبَعَ رِضۡوَانَہٗ سُبُلَ السَّلٰمِ
وَیُخۡرِجُھُمۡ مِّنَ الظُّلُمٰتِ اِلَی النُّوۡرِ بِاِذۡنِہٖ
وَیَھۡدِیۡھِمۡ اِلٰی صِرَاطٍ مُّسۡتَقِیۡمٍ

అనువాదం: అల్లాహ్ ఇచ్చను అనుసరించు వారిని అతడు శాంతి పథము నందు నడిపించును. తమ ఆజ్ఞతో వారిని మబ్బుల నుండి వెలుగు బాటవైపు తీసుకొని పోవును. వారికి సత్పథమును చూపును.
(అల్ మాయిదా: 17).

**దేవుడు దాసులను పరీక్షించి చూచును. ఆ పరీక్ష కూడ మానవునికి ప్రయోజనాన్ని చేకూర్చడం కొరకే అతడి నుండి వస్తుంది...... నా దృష్టిలో ఎవరైతే ఈ ప్రాపంచిక కష్టనష్టాల కోసం కన్నీరు కార్చుతారో వారి ఆ కన్నీరు మంటలుగా మారి ఏడ్చేవారిని దహించి వేస్తుంది.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### దేవుడు మరియు దాసుల మధ్య అనుబంధం:-

ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ఇద్దరు మిత్రుల మధ్య ఉన్న స్నేహం శాశ్వతముగా కొనసాగుటకు అప్పుడప్పుడు అతడు ఇతడి మాటను వినాలి, అప్పుడప్పుడు ఇతడు అతడి మాటను వినాలి. కాని ఒకవేళ ఒక్కరే తమ మాటను పదే పదే గెలిపించుకోవాలని చూసినచో వ్యవహారమే చెడిపోతుంది. ఈ విధానమే దేవుడు మరియు దాసుడిల మధ్య అనుబంధముగా కొనసాగాలి. అప్పుడప్పుడు అల్లాహ్ తాలా దాసుడి విన్నపాలను ఆలకించి, అతనిపై అనుగ్రహపు ద్వారములను తెరువవలెను. అప్పుడప్పుడు దాసుడు దేవుని సృష్టి నియమావళిని తన అభీష్టముగా మార్చుకోవలెను. వాస్తవమును చూసినచో అసలు హక్కు దేవునికే చెందుతుంది. అనగా అతడు దాసులను పరీక్షించి చూచును. ఆ పరీక్ష కూడ మానవునికి ప్రయోజనాన్ని చేకూర్చడం కొరకే అతడి నుండి వస్తుంది. అతడి సృష్టి ధర్మమేమనగా, పరీక్షలో సఫలీకృతులైన వారిని అతడు తన అనుగ్రహాలకు వారసులను చేయును.

### ప్రాపంచికతలో మునిగిపోవడం అంటే పరలోకానికి నష్టము కల్గించుకోవడమే అవుతుంది:-

ఒక యువకుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి చేరుకొని ప్రాపంచిక సమస్యలను వినిపించడం మొదలు పెట్టాడు. ఆ క్రమంలో తన కష్టనష్టాలన్నింటిని వివరించాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి స్సలాతు వస్సలాం ఆతనికి చాలా వరకు నచ్చజెప్పి ఇలా అన్నారు: " ఎల్లప్పుడు ఈ విషయాలలోనే లీనమైపోవడం వలన పరలోకానికి నష్టమును చేకూర్చును. ఒక విశ్వాసి ఇంతగా చిన్న చిన్న విషయాలలో తలమునలకలు కాకూడదు. " అప్పటికే ఆ వ్యక్తి గట్టి గట్టిగా ఏడవడం మొదలు పెట్టాడు. ఆ దృశ్యాన్ని చూసి హుజూర్ (అ) తీవ్ర అసంతృప్తిని, అయిష్టతను వ్యక్తపరిచారు. ఆపై ఇలా అన్నారు: " ఇక ఆపుము. ఇలా ఏడవడంను నేను నరకముగా భావిస్తుంటాను. నా దృష్టిలో ఎవరైతే ఈ ప్రాపంచిక కష్టనష్టాల కోసం కన్నీరు కార్చుతారో వారి ఆ కన్నీరు మంటలుగా మారి ఏడ్చేవారిని దహించి వేస్తుంది. ఇలాంటి వారి పరిస్థితులను, వారి రోధనలను చూసినచో నా మనస్సు గట్టి పడుతుంది.

### ఆదర్శవంతమైన దైవ నమ్మకపు స్థితి:-

ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమావేశంలో దైవనమ్మకం అనే అంశంపై చర్చ కొనసాగుచున్నది. ఆ క్రమంలోనే వారు (అ) ఇలా తెలిపారు: నా మనస్సులో ఒక విచిత్రమైన పరిస్థితిని నేను గమనిస్తున్నాను. ఏ విధముగానైతే గాలులు వీయకుండా ఉన్నప్పుడు మరియు వాతవరణంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరిగిపోయినప్పుడు ఇక తప్పకుండా వర్షం కురుస్తుందని ప్రజలు ఏవిధముగా నమ్మకాన్ని కల్గి ఉంటారో అదే విధముగా నా ఇనుప పెట్టే ఖాళిగా ఉండడంను చూసినచో ఇక ఈ ఇనుప పెట్టే నిండిపోతుంది అని నాకు దేవుని అనుగ్రహాలపై గట్టి నమ్మకం కల్గుతుంది. అలాగే నిండిపోతుంది కూడ."

ఆశ్చర్యకరమైన విషయమేమనగా, ఏ విషయాన్ని అయితే మక్కాకు చెందిన అన్యారాధులు చెప్పడానికి వెనుకాడారో, ఆ విషయాన్ని ముసల్మానులు ఎంతో ధైర్యముగా చెప్పసాగారు. ఇలాంటి నిరాధారమైన వాగ్దానాన్ని ఎవరు అంగీకరిస్తారని కూడ వారు ఆలోచించుకోలేదు.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు రఅద్ 17సూక్తి ని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు: (గత సంచిక తరువాత)

**అమ్ జఅలూ లిల్లాహి షురకాఅ ఖలఖూ క ఖల్ఖిహీ ఫతషాబహల్ ఖల్ఖు అలైహిం** ఈ విషయాన్ని అన్యారాధుల ముందు ఆరోపణగా వినిపించడం జరిగింది. అనగా మీరు అన్యారాధులై ఉండి కూడ మీ కల్పిత దేవుళ్ళు ఒక సృష్టిని సృష్టించినట్లు, అది దైవ సృష్టిని పోలినట్లు ఉన్నదని నమ్మకంతో చెప్పలేకపోవుచున్నారు. మక్కాకు చెందిన అన్యారాధులు కూడ ఇందుకు సహసించలేదు. కొన్ని దేశాలకు చెందిన అన్యారాధులు తమ కల్పిత దేవుళ్ళు ఇలా చేశారు, అలా చేశారని గొప్పగా చెప్పుకుంటారు. విచిత్రమేమనగా నేటి కాలపు ముసల్మానులు కూడ ఇలాంటి గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలోనే వారు హజ్రత్ మసీహ్ పావురాలను సృష్టించాడని చెప్పుకుంటున్నారు. కొందరైతే ఏకముగా అల్లాహ్ తాలా సృష్టించిన పావురాలు ఏవో, హజ్రత్ మసీహ్ సృష్టించిన పావురాలు ఏవో తెలుసుకోలేనంతగా అవి కలిసి పోయాయని, వాటిని గుర్తించడం కష్టమని కూడ అంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపేవారు: నేను ఒక మౌల్వీని " హజ్రత్ మసీహ్ నాసిరి (అ) పక్షులను సృష్టించాడని మీరు వాగ్దానాలు చేస్తున్నారు కదా! వాస్తవానికి వారు ఏ పక్షులను సృష్టించారు? " అని అడుగగా, ఆ మౌల్వీ గబ్బిలాలను సృష్టించాడని సమాధానం ఇచ్చాడు. ఆపై మరల నేను మసీహ్ సృస్టించిన గబ్బిలాలు, అల్లాహ్ సృష్టించిన గబ్బిలాలు ఏవి అని ప్రశ్నించగా, ఆ మౌల్వీ " ఇప్పుడు వాటిని గుర్తించలేము, ఆ పై పంజాబీ భాషలో ఈ విధముగా అన్నాడు. ఓహన్ రల్‌మిల్ గయానే అనగా ఇప్పుడు అవి అల్లాహ్ సృష్టించిన గబ్బిలాలతో కలసి పోయాయి.

ఆశ్చర్యకరమైన విషయమేమనగా, ఏ విషయాన్ని అయితే మక్కాకు చెందిన అన్యారాధులు చెప్పడానికి వెనుకాడారో, ఆ విషయాన్ని ముసల్మానులు ఎంతో ధైర్యముగా చెప్పసాగారు. ఇలాంటి నిరాధారమైన వాగ్దానాన్ని ఎవరు అంగీకరిస్తారని కూడ వారు ఆలోచించుకోలేదు. (తఫ్సీరే కబీర్, సంపుటి 3, పుట 402, ప్రచురణ ఖాదియాన్ 2010).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మృతదేహాన్ని గౌరవించాలి. అది అన్యమతస్థుల మృతదేహమైనకూడ.

(1311) హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు: మా ముందు నుండి ఒక మృత దేహాన్ని తీసుకొని వెళ్ళుచున్నారు. దానిని చూసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేచి నిలబడ్డారు. కావున మేము కూడ లేచి నిలబడ్డాము. అపై మేము ఓ అల్లాహ్ ప్రవక్త! ఇదొక యూదుడి మృతదేహం అని విన్న వించు కున్నాము. అందుకు హుజూర్ (స) మీరు ఎప్పుడైన మృత దేహాన్ని తీసుక పోవడాన్ని చూసినచో లేచి నిలబడండి అని తెలిపారు.

(1312) అబ్దుర్రహ్మాన్ బిన్ అబిలైలా ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ సుహైల్ బిన్ హనీఫ్ మరియు హజ్రత్ ఖైస్ రజి బిన్ సఅద్ ఇరువురు ఖాదిసియాలో కూర్చొని ఉన్నారు. అంతలోనే కొందరు వ్యక్తులు వారి ముందు నుండి ఒక మృతదేహాన్ని తీసుకొని వెళ్ళుచున్నారు. దానిని చూసి వారు ఇరువురు లేచి నిలబడ్డారు. అందుకు ప్రజలు ఆ ఇరువురికి ఈ మృతదేహం ఈ ప్రాంతానికి చెందిన ఒక సాధారణ వ్యక్తిదని తెలిపారు. అప్పుడు వారు ఇరువురు అక్కడి ప్రజలతో " ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నుండి ఒకరి మృతదేహాన్ని తీసుకొని వెళ్ళుచుండగా దానిని చూసి హుజూర్ (స) లేచి నిలబడ్డారు. అందుకు అనుచరులు హుజూర్ ఇది ఒక యూదుడి మృతదేహం అని తెలుపగా అందుకు హుజూర్ (స) యూదుడు మనిషి కాదా? అని నచ్చజెప్పారు అని తెలియజేశారు. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అవతరణ ఉద్దేశ ఐదు విభాగాలను ప్రస్తావించిరి. వాటిలో ఒక విభాగము కరపత్రముల ప్రచురణ. అనగా ప్రచారము, నిదర్శనమును పూర్తి చేయుటకు కరపత్రముల ప్రచురణ.

ఒక చోట వారిట్లనిరి.

"నిదర్శనమును పూర్తి చేయుటకు వ్యతిరేకులు, తిరస్కృతుల ఆహ్వానములో నేడు నేను 40 కరపత్రములను ప్రచురించదలచితిని. తద్వారా నేను ఏ కార్యమునకై పంపబడినానో దానిని పూర్తి చేసినానని ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానములో ప్రళయ దినమున చెప్పగలను". (అర్బయీన్ నం.1 – రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 343)

ఈ కొద్ది కరపత్రములే కాక లేక ఒక్క సారి మాత్రమే కాక గమనించినచో వారు తమ ప్రకటన కంటే ముందు నుండి మృతి చెందే వరకు అనన్య కరపత్రములు వారు ప్రచురించిరి. ఇవన్ని ధార్మిక ప్రపంచ ఒక నిధి. ముస్లిములు, క్రైస్తవులు, ఇతర మతస్తులను కూడ వినాశనము కాకుండా రక్షించవలెనని వారిలో ఒక చింత యుండెను. వారు ఒంటరిగానే ఈ పని చేసేవారు. ఇందుకు వారెంతో కష్టపడేవారు. వారి పెద్ద పెద్ద రచనలు కూడ యున్నవి. మానవ జాతి పట్ల ప్రేమానురాగ వ్యాకులత, ప్రపంచ సవరణ బాధ వారి చిన్న కరపత్రముల ద్వారా కూడ బహిర్గతమగును. ప్రపంచ సవరణ అను ఈ బాధను కొనసాగించుట వారి జమాఅత్ సభ్యుల కర్తవ్యము కూడ. కనుక ఇటువైపు కూడ శ్రద్ధ వహించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ బాధ, ఇందుకు వారి అసాధారణ కష్టము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఒక చోట ఇట్లు తెలిపిరి.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉదాహరణ మన ముందున్నది. అనారోగ్యముతో నున్నను దివారాత్రులు కష్టపడేవారు. కరపత్రము తర్వాత కరపత్రము ప్రచురించేవారు. వారి పనిని చూచి ప్రజలు ఆశ్చర్యపడేవారు. ఒక కరపత్రము ఇచ్చిన తర్వాత దాని ప్రభావము అనగా ఆ కరపత్రము వలన ఏర్పడిన వ్యతిరేకత చల్లారక ముందే మరొక కరపత్రము ప్రచురించేవారు. ఈ సందర్భమున కరపత్రము జారీ చేయుట వలన ప్రజలలో దురభిప్రాయము ఏర్పడునని సభ్యులు అభిప్రాయపడేవారు. కాని వారు ఖాతరు చేయకుండా లోహమును వేడిలోనే మరల్చవచ్చునని అనేవారు. ఉత్సాహములో ఏ మాత్రం చల్లదనము వచ్చినా వెంటనే మరో కరపత్రము ప్రచురించేవారు. తద్వారా మరల వ్యతిరేక ఉత్సాహము ఉప్పొంగేది. వారు రాత్రింబవళ్లు ఇలాగే పని చేసిరి. ఇదే సఫలమునకు కారణము. ఈ కారణమును మనము అవలంభించినచో సఫలము కావచ్చును. వ్యతిరేకత తగ్గవలెనని ఆలోచించకూడదు". (అల్ఫజల్ దినపత్రిక ఖాదియాన్ దివి:9 నవంబర్ 1943 పుట 2 సంపుటి 31 నం.263)

వ్యతిరేకత ఎదురగుచుండగానే కరపత్రము కూడ ప్రచురించవలెను. అప్పుడే ప్రభావము ఏర్పడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలమునే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రస్తావించుచు ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ప్రచారము కరపత్రముల ద్వారా జరిగేది. ఆ కరపత్రములు రెండు, నాలుగు పుటలలో యుండెడివి. వాటి వలన దేశములో విప్లవము ఏర్పడేది. అధికముగా వాటిని ప్రచురించేవారు. ఆ కాలములో అధికమనగా ఒకటి రెండు వేల సంఖ్యని భావించేవారు. కొన్ని సార్లు పది పది వేల సంఖ్యలో కూడ కరపత్రములు ప్రచురించబడేవి. కానిప్పుడు మన జమాఅత్ ఇరవై రెట్లు అధికముగా గలదు. ఇప్పుడు కరపత్రముల ప్రచారమనగా యాభై యాభై వేలు లేదా లక్ష లక్ష పంఖ్యలో కరపత్రములు ప్రచురించవలెను. అప్పుడు కరపత్రములు ఎలా మన వైపు ప్రజలను ఆకర్షించునో చూడుము. గతములో కరపత్రములు 12 సార్లు ప్రచురించబడినచో ఇప్పుడు సంవత్సరములో రెండు మూడు సార్లు చేసినను రెండు లేదా నాలుగు పుటలకు పరిమితం చేసినను అవి ఒక్కొక్క లక్ష లేదా రెండు రెండు లక్షల సంఖ్యలో ప్రచురితమైనచో అవి ఏ విధముగా విప్లవము సృష్టించునో తెలియును".

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 33 పుట 5,6 అల్ఫజల్ 11 జనవరి 1952)

మూడు, నాలుగు సంవత్సరముల క్రితము ఒకటి రెండు పుటలతో కూడిన కరపత్రములు సిద్ధము చేసి ప్రచారము చేయవలెనని నేను జమాఅతులకు సూచించితిని. లక్షల సంఖ్యలో చేయవలెనని ఇందుకు టార్గెట్ కూడ విధించి యుంటిని. తద్వారా ఇస్లాం అందమైన బోధన కూడ ప్రపంచమునకు తెలియును. ఇస్లాం వాస్తవికత ప్రపంచమునకు తెలియవలెను. ఈ కాలములో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపి ఇస్లాం పునరుజ్జీవమునకు సంకల్పించి, నిజమైన బోధనను జారీ చేసినాడని ప్రపంచమునకు సందేశము అందవలెను. తన దాసులను షైతాన్ నుండి రక్షించుటకు ఇప్పటికి అల్లాహ్ తాలా తన అవతారులను పంపునని ప్రపంచమునకు తెలియవలెను. ఈ విధముగా పని చేసిన జమాఅతులలో చాలా మట్టుకు అల్లాహ్ తాలా కృపానుసారము గొప్ప అనుకూల ఫలితములు వెలువడినవి. స్పేన్‌లో జామిఅ విద్యార్థులను నేను పంపియుంటిని. వారక్కడ చాలా పని చేసినారు. సుమారు మూడు లక్షల వరకు వివిధ కరపత్రములు పంచి పెట్టిరి. ఇదే విధముగా ఇప్పుడు జామిఅ కెనడా విద్యార్థులు స్పేనిష్ దేశములలో, మెక్సికోకు వెళ్లి ఈ కరపత్రములను పంచి పెట్టిరి. అల్లాహ్ కృపానుసారము దీని వలన ప్రచార మైదానములో విశాల మార్గములు తెరుచుకొన్నవి. బైఅత్‌లు కూడ అయినవి.

కనుక ఇందు కొరకు ఒక కరపత్రము తర్వాత మరొకటి ప్రచురించవలెను. పెద్ద పెద్ద పుస్తకములు పంచి పెట్టే బదులు వీటిని పంచిపెట్టవలెను.

కరపత్రముల ప్రచురణ ఏ విధముగా యుండవలెనో తమ అభిప్రాయమును తెలుపుచు ఒక చోట మాట వరుసలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. తాము స్వయముగా కరపత్రములు ప్రచురించుతామని కొందరు కోరెదరు. ఆ కాలములో కూడ కోరేవారు. ఇప్పుడు అంత సంఖ్యలో చేయకున్నను కొందరైనా తమ వైపున ప్రచురించవలెనని కోరుదురు. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"ఈ కరపత్రములను కేంద్రము నుండి ప్రచురించి, వాటిని పంచిపెట్టివలెను. వాటి ప్రచురణను పెంచవలెను. స్వంతముగా కరపత్రములను ముద్రించడంతో నా పేరు కూడ రావలెనని స్వయం ప్రసన్నత కలుగును. ఇది ఎంత ఘోర వ్యాధి అనగా దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. (అనగా కొందరికి స్వయం ప్రసన్నత లేదా తమ అభిప్రాయమును వ్యక్తపరచుట, తన ప్రొజెక్షన్ (జూతీశీఎవష్‌ఱశీఅ)ను కొందరు కోరుదురు. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. ఒక స్త్రీ యుండెను. ఆమె ఒక ఉంగరము చేయించుకొనెను. కాని ఒక్క మహిళ కూడ దానిని పొగడలేదు. ఒక రోజు ఆమె తన ఇంటికి నిప్పు పెట్టెను. ప్రజలు గుమికూడినప్పుడు ఈ ఒక్క ఉంగురము తప్ప ఏమి మిగల లేదని అనెను. దీనిని ఎప్పుడు చేయించితివని ఒకరు ప్రశ్నించెను. ఈ ప్రశ్న ఇంతకు ముందు ఎవరైనా అగిడియుంటే నా ఇల్లు కాలిపోయేది కాదని ఆ స్త్రీ అనెను. వాస్తవానికి పేరు ప్రతిష్టలు పొందు కోరిక ఎటువంటిదనగా అది ఎవరికి తగులునో అతన్ని కాల్చి బూడిద చేయును. కాని ఆ వ్యక్తికి తెలియనే తెలియదు".

(అహెమ్ ఔర్ జరూరి ఉమూర్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 340)

ఇది కరపత్రము వరకు పరిమితం కాదు. ఇతర విషయములలో కూడ స్వయం ప్రసన్నత, పేరు ప్రతిష్టల విషయము మెదడులో కలిగినప్పుడు మానవుడు దానికి కృషి చేసినచో దానితో ఎలాంటి లాభము కలుగక నష్టములు అధికమగును. ఇప్పుడు ప్రచార మైదానములో అల్లాహ్ తాలా కృపానుసారము ఎంత విశాలత ఏర్పడినదనగా ఎవరైనా వ్యక్తిగతంగా కరపత్రము ప్రచురించినా అది చాలా తక్కువే అగును. కాని తమ పరిధిలోనే స్వయం ప్రసన్నత కొద్ది గొప్ప బహిర్గతమగును. కాని సదుద్దేశముతో చేయబడినచో, అందరు కేవలం స్వయం ప్రసన్నత కొరకు చేయుచున్నారని కాదు. కొందరు సదుద్దేశులు కూడ యుందురు. ఎవరైనా స్వయముగా ముద్రించుచున్నా, వారి దృష్టిలో అది మంచిదైనచో దానిని విశాలముగా చేయవలెను, వ్యాపింపజేయవలెను. ఎవరి హృదయములోనైనా మంచి ఆలోచన కలిగినచో, దానితో కరపత్రము సిద్ధము కాదలచినచో అకర్షితముగా యున్నచో, ప్రజల దృష్టిని అకర్షించే విధముగా యున్నచో, వ్యాసము కూడ మంచిగా యున్నచో దానిని జమాఅత్ వ్యవస్థకు అందించవలెను. అది లాభదాయకమైనచో దానిని జమాఅత్ వ్యవస్థ ముద్రించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అనుచరుల గురించి గల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తెలిపిన పలు సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును.

ఒక చోట వారిట్లనిరి. "అఫ్ఘానిస్తాన్ అమరులపై రాళ్లు పడుచున్నప్పుడు వారు ఆందోళన చెందలేదు. స్థిరత్వము, ధైర్యముతో వాటిని స్వీకరించేవారు. విపరీతముగా వారిపై రాళ్లు పడినప్పుడు సాహిబ్జాదహ్ అబ్దుల్లతీఫ్ షహీద్, నీమతుల్లాహ్ ఖాన్ గారు ఇతర అమరులు ఇట్లనిరి. ఓ అల్లాహ్! వీరిని కరుణించి వీరికి మార్గదర్శనము ప్రసాదించుము. వాస్తవమేమనగా ప్రేమనురాగము మానవునిలో యున్నప్పుడు అతని రూపు రేఖలు మారిపోవును. అతని మాటలో ప్రభావము ఏర్పడును. (5వ పేజీలోని 2వ కాలంలో చదవగలరు)

# జుమా ప్రసంగము

اے دل تو نیز خاطرِ ایناں نگاہ دار     کآخر کنند دعوئے حُبِّ پیمبرمؐ

నవూజుబిల్లాహ్. మనము నిజంగానే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానిస్తున్నామని అందుకే వీరితో ఈ విధంగా తప్పక వ్యవహరించాలని, మౌల్వీ నిజమే చెప్తున్నాడు కావచ్చునని సాధారణ ముస్లిములు బహుశాః అవగాన లోపము వలన భావించవచ్చును. ఇది సాధారణ ప్రజల, సాధారణ ముస్లిముల పరిస్థితి.

మనము దుఆ చేయువారము, దుఆ చేస్తున్నాము, దుఆ చేస్తూ వుందుము. ఈ వ్యతిరేకత ఏదో క్రొత్త విషయము కాదు. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలము నుండి మొదలైనది. వారిపై కూడ దాడులు చేయబడెను. వారి మాటలను వినుటకు వచ్చేవారిపై కూడ దాడులు జరిగినవి.

వీరిలో నుండే ప్రేమ చుక్కలు రాలుతుండడాన్ని మనం అనాధిగా చూస్తూనే ఉన్నాము, భవిష్యత్తులో కూడ ఈ ప్రేమ చుక్కలు రాలును. ఇన్‌షాఅల్లాహ్.

వీరు మిమ్ములను ఎందుకు దూషిస్తున్నారు. మీపై ఎందుకు దాడి చేస్తున్నారు. వాస్తవానికి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వల్లనే మిమ్ములను కొడుతున్నారు, మిమ్ములను దూషిస్తున్నారు. అనగా వారికి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రేమ వున్నందుకే మిమ్ములను కొడుతున్నారు. ఈ వ్యతిరేకత కూడ అపోహ వలన కావచ్చును లేదా మరే కారణమైనా కావచ్చును.

మీరు మొత్తం ప్రపంచాన్ని కొన్ని రోజుల కొరకు మోసము చేయగలరు. లేదా మీరు కొందరిని చాల కాలం వరకు మోసము చేయవచ్చును. అంతేగాని మొత్తం ప్రపంచాన్ని మీరు చాల కాలం మోసం చేయలేరు. కేవలం కొన్ని రోజులు కొరకు మాత్రమే మోసము చేయగలరు.

కావున దుఆ చేయుట, సహనము పాటించుటయే మన కర్తవ్యము. ఇదే ఉత్తమమైన మార్గము. దీని ద్వారనే మనకు ఇన్‌షాఅల్లాహ్ సఫలము లభించును.

ఒక ముస్లిం కొరకు తమ ఆలోచనలను, మనోభావాలను కల్మషం లేకుండా వుంచుటయే మన బాధ్యత. అల్లాహ్ తఆలా వారికి సద్బుద్ధి ప్రసాదించాలని, వీరు ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించవలెనని, గుర్తించాలని దుఆలు చేయండి.

ఇస్లాంను రక్షించుటకే అహ్మదియ్యత్ స్థాపించబడెను. ముస్లిములను రక్షించుటకు, మానవుని వైభవమును తిరిగి ఏర్పాటు చేయుటకు అహ్మదియ్యత్ స్థాపించబడెను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 మే 2021, ( 14 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత కొద్ది రోజుల క్రితం ఒక మౌల్వీగారు సోషల్ మీడియాలో ఇట్లు ఉపదేశిస్తుండిరి. ప్రపంచములో ఎక్కడైనా పీడనము, అల్లర్లు జరిగినా వాటికి కారకులు ఈ ఖాదియానీలే. పాలస్తీనాలో జరుగుతున్న అశాంతి బాధ్యత కూడ వారు ఖాదియానీలు, అహ్మదీయులకు అంటగట్టుతున్నారు. అనంతరం వీరి పద్ధతి ఇంకా ఈ విధంగా నడుస్తుంది. అందుకే అహ్మదీయులతో ఈ విధంగా వ్యవహరించండి, ఆ విధంగా వ్యవహరించండి. వారిని హత్య చేయుట, వారిని దండించుట అన్ని రకాల సమంజసమని వారు అంటుంటారు. వారి పద్ధతి ఇలా వుంటుంది. ఇవి వారి మాటలు. అహ్మదియ్యత్ గురించి ఆరంభము నుండే వీరు ఇటువంటి విషయములు మాట్లాడుతున్నారు. వీరే అవిశ్వాస కూటములు. కాని మనము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఎందుకనగా వీరి దూషణలను విని, బాధాతప్త మాటలు విని, మాటల రూపంలోనే కాక వీరి ఆచరణ ప్రయత్నములను కూడ చూచి వాటిని తట్టుకోవాలని, సహనము, దుఆతో ముందుకు వెళ్లాలని మనకు బోధించిన మసీహ్, మహ్దీని మనము విశ్వసించాము. అహ్మదియ్యా జమాఅత్‌నకు విరుద్ధంగా దుష్ప్రచారము చేసి వీరు అమాయక ముస్లిములను రెచ్చగొట్టారు. నవూజుబిల్లాహ్. మనము నిజంగానే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానిస్తున్నామని అందుకే వీరితో ఈ విధంగా తప్పక వ్యవహరించాలని, మౌల్వీ నిజమే చెప్తున్నాడు కావచ్చునని సాధారణ ముస్లిములు బహుశాః అవగాన లోపము వలన భావించవచ్చును. ఇది సాధారణ ప్రజల, సాధారణ ముస్లిముల పరిస్థితి. కాని తెలిసిన మౌల్వీలు, వారు చెప్తున్న విషయములు అర్థరహితమని, వీరు కేవలం అల్లర్లు సృష్టించుటకు ప్రయత్నిస్తున్నారని తద్వారా తమ పదవులను కాపాడుకోవాలని, వారిని ఎవరు తమ పదవుల నుండి తొలగించవద్దని వాస్తవంగానే అవగాహన కలిగి వున్నవారితో అల్లాహ్ తఆలా ఏ విధంగా వ్యవహరించునో అల్లాహ్ తఆలాకే మంచిగా తెలుసు. నేను చెప్పినట్లు మన పని దుఆ చేయుట మాత్రమే. శత్రువు కొరకు కూడ దుఆ చేయాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బోధించారని నేను నేడు పండుగ ఖుత్బాలో కూడ చెప్పివుంటిని.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 96)

మనము దుఆ చేయువారము, దుఆ చేస్తున్నాము, దుఆ చేస్తూ వుందుము. ఈ వ్యతిరేకత ఏదో క్రొత్త విషయము కాదు. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలము నుండి మొదలైనది. వారిపై కూడ దాడులు చేయబడెను. వారి మాటలను వినుటకు వచ్చేవారిపై కూడ దాడులు జరిగినవి. విశ్వసించే ఉద్దేశము లేకున్నా వీరు ఏమి చెప్తారో చూద్దాం అని కూడ కొందరు సభలలో పాల్గొంటారు. హజ్రత్ మిర్జా గారి అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాటలను వీరు విన్నచో వారి బైఅత్ చేస్తారనే ప్రమాదము మౌల్వీలకు వుండేది. ఎందుకనగా సత్యము వీరి వెంట వున్నదని వారికి తెలుసు. అందుకే అటువంటి ప్రజలను నిలువరించేవారు, అంతటితో ఆగక దాడులు సైతం చేసేవారు. ఇలా ఆటంకములు సృష్టించేవారి, కఠినములు కల్పించేవారి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలే చేసిరి. ఇంత వ్యతిరేకత ఎదురైనను ఈ దుఆల ఫలితంగానే వారిలోని కొందరు జమాఅత్‌లో ప్రవేశించారు, ప్రవేశిస్తున్నారు. మౌల్వీలు ఈ విధముగా వృథాగా మాట్లాడినను లేదా దుర్భాలాషలాడినను మనము మాత్రం దుఆలే చేయుదుము. వీరిలో నుండే ప్రేమ

చుక్కలు రాలుతుంటాయి, భవిష్యత్తులో కూడ రాలును. ఇన్‌షాఅల్లాహ్. సాధారణ ప్రజలు, అమాయక ముస్లిముల కొరకు వీరి కఠిన మాటలను విన్న తర్వాత కూడ దుఆయే చేస్తాము. వీరి కష్టముల వలన మాకు చాలా బాధ కలుగుతుంది. దీనికి కారణము హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనే. వీరి ఈ దౌర్జన్యము కూడ అపోహ వల్లనే, పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో వున్న ప్రేమ వల్లనే అని వారికి కూడ అల్లాహ్ తఆలా ఈ విధంగానే ఆదేశించెను. వీరు ఆచరించినను ఆచరించకపోయినను ప్రకటన మాత్రం చేస్తారు. అందుకే వారి కొరకు శాపము కోరరాదు.

దీని గురించి హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక సంఘటనను ఇట్లు తెలిపారు. నేనప్పుడు బాలుడినే. లాహోర్‌లో ఒక విందు నుండి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తిరిగి వస్తుండిరి. వారు వీధుల నుండి వెళుతుండగా ప్రజలు తమ ఇండ్లపై నిలబడి వారిని దూషిస్తుండిరి. మిర్జా పారిపోయాడు, మిర్జా పారిపోయాడని అరుస్తుండిరి. హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. నాకు ఏమి అర్థము కాలేదు. బహుశః ఏదేని సభలో ఉపన్యాసము చేసిన తర్వాత అల్లర్లు చేలరేగినందున అక్కడి నుండి తిరిగి వస్తుండిరి. ఇంతలో నేను ఒక వృద్ధుడిని చూశాను. అతని ఒక చెయ్యి తెగివుండెను. ఇంకా పసుపు పెట్టి వుండెను. కావున చెయ్యి తెగి ఎక్కువ కాలము కాలేదని అర్థమగుతుండెను. నేను ఆ వృద్ధుడిని చూశాను. అతడు కూడ తన మంచి చెయ్యిని తెగి వున్న చెయ్యిపై కొట్టుతు పంజాబీ భాషలో ఇట్లనుచుండెను. మిర్జా నఠ్ గయా, మిర్జా నఠ్ గయా (అనగా మిర్జా పారిపోయాడు, మిర్జా పారిపోయాడు.) తుదకు మిర్జా నఠ్ గయా అని అతడు ఎందుకు అన్నాడని నేను నా వయసు రీత్యా అప్పుడు చాలా ఆశ్చర్యానికి గురయ్యాను. నాకీ విషయము అర్థము కాలేదు. వ్యతిరేకత వలన లేదా మౌల్వీలు ప్రజలను రెచ్చగొట్టినందున వారి మనసులో వున్నది మాట్లాడుతుండిరి, విషయము తెలిసినా తెలియక పోయినా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుండిరి.

ఇదే విధంగా మరో సంఘటనను తెలుపుతు ఇట్లనిరి. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకసారి లాహోర్ నగరములో వెళ్తుండిరి. వెనుక నుండి ఎవరో ఒకరు దాడి చేసిరి. కావున వారు పడిపోయిరి. కొన్ని కథనములలో పడలేదు కాని తట్టు తగిలెనని వున్నది. ప్రజలను రాళ్లు విసురుతుండగా కూడ చూసినానని హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ తెలిపిరి. సారాంశమేమనగా ఆ రోజులలో వ్యతిరేకత చాలా తీవ్రంగా వుండెను. కావున వీరు ఇలా అకారణంగా ఎందుకు చేస్తున్నారని సహజంగానే కొందరు జమాఅత్ సభ్యులకు కూడ కోపము వచ్చేది. అప్పుడు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఇట్లు దైవవాణి అందెను. ఇప్పటి వరకు అందుబాటులో వున్న సమాచారము మేరకు ఏ కథనములో కూడ ఈ దైవవాణి అని ఆధారము లభించలేదు. కాని హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ తెలిపిరి. దైవవాణి ఇట్లు గలదు. ఏదిఏమైనప్పటికి ఇది హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యము.

اے دل تو نیز خاطرِ ایناں نگاہ دار     کآخر کنند دعوئے حُبِّ پیمبرم

(ఇజాలే అవ్‌హామ్ భాగం 1, రుహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 182)

దాని అనువాదమేమనగా ఓ మా ప్రవక్తా! ఈ ముస్లిములు మిమ్ములను దూషిస్తుంటారు. ఒక వేళ ఇది దైవవాణి అయినచో అల్లాహ్ తఆలా ఇట్లు తెలుపుతున్నాడు. అయినను నువ్వు వీరితో మంచిగా వ్యవహరించుము. వీరు మిమ్ములను ఎందుకు దూషిస్తున్నారు. మీపై ఎందుకు దాడి చేస్తున్నారు. వాస్తవానికి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వల్లనే మిమ్ములను కొడుతున్నారు, మిమ్ములను దూషిస్తున్నారు. అందుకే వారితో మంచిగా వ్యవహరించుట చాలా ముఖ్యము. వీరు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమ వున్నందుకే వీరు కొడుతున్నారు. ఈ అపోహ వలన కావచ్చును లేదా మరే కారణమైనా కావచ్చును. కాని మీరు శాపనార్థాలు చేయకూడదు. వారితో మంచిగా వ్యవహరించుము.

మనతో చేయబడుతున్న వ్యతిరేకత వెనుక వున్నటువంటి కారణము ఏమిటో గమనించవలెను. వీరు దూషిస్తారు. మన చాయె కూడ మద్యం కంటే హీనమని, మద్యం త్రాగుట ధర్మబద్ధము కావచ్చును కాని అహ్మదీయుల చాయె త్రాగడం ధర్మబద్ధము కాదని వీరు అంటుంటారు. హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఈ విషయమును తెలిపిన తర్వాత హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. నాలో మండుతున్నటువంటి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమాన జ్వాల వీరిలోని లక్షల మందిలో కూడ మండడం లేదని వీరికి తెలిసినప్పుడు వీరు మీ అనగా అహ్మదీయుల పాదాల ముందు పడిపోవుదురు. మనము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యతిరేకులమని భావిస్తున్నందున వీరు వ్యతిరేకత చూపుతున్నారు. ఈ వ్యతిరేకత కొన్ని అపోహల వలన ఏర్పడినది.

మరల వారొక వివరణ తెలిపిన తర్వాత ఇంకా ఇట్లు కూడ తెలిపిరి. వీరు వ్యతిరేకించినను లేదా నన్ను లేదా అహ్మదియ్య సంస్థ వ్యవస్థాపకులను దూషించినను వీరు మీ సోదరులని, ఏదో ఒక అపోహకు గురైనారని జమాఅత్ గుర్తుంచుకోవలెను. కావున మీరు అసంతృప్తికి గురయ్యే బదులు దుఆలు చేయండి. వ్యతిరేకులకు వాస్తవము తెలియజేయండి. మీరు నిజమైన విషయములు వారికి తెలియజేసినప్పుడు మనము హ్జ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువులము కాదు వారి నిజమైన ప్రేమికులమని వారికి తెలిసినప్పుడు మనలను హతమార్చుటకు సిద్ధముగా వున్న వారు మన కొరకు ప్రాణాలు అర్పించుటకు సిద్ధమగుదురు. (భేరాకి సర్‌జమీన్ మే ఏక్ నిహాయత్ ఈమాన్ అఫ్రోజ్ తఖ్‌రీర్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 22, పుట 84-86).

ఏదిఏమైనప్పటికి మనము మన వ్యతిరేకుల కొరకు దుఆలు చేయవలెను. దుఆలు చేయమనే మనకు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధించారని నేనింతకు ముందు కూడ చెప్పాను. వీరిలో నుండే ప్రేమపూర్వక చుక్కలు రాలును. వీరిలో నుండే కొందరు విశ్వసింతురు.

హ్జ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం గారి సంఘటనను తెలుపుతు ఒకసారి హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. హ్జ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం గారు ఇట్లనేవారు. నేను పై అంతస్తులో వుండేవాడిని. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రింది అంతస్తులో వుండేవారు. ఒకరోజు రాత్రి పూట ఒక స్త్రీ ప్రసవ వేదన పడుతున్నప్పుడు రోధిస్తున్నట్లు క్రింది నుండి నాకు చప్పుడు వచ్చెను. నాకు ఆశ్చర్యము కలిగి నేను చెవిపెట్టి శ్రద్ధగా వినగా నాకిట్లు తెలిసెను. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ చేస్తూ ఇట్లనుచుండిరి. ఓ అల్లాహ్! తావూన్ మహమ్మారి వచ్చినది. దీనికి గురై ప్రజలు మరణిస్తున్నారు. ఓ అల్లాహ్! వీరందరు మరణించినచో నిన్ను ఎవరు విశ్వసించెదరు. చూడండి! సంఘటన ఇదే కాని మరో చోట ఈ సంఘటన ఇట్లు వివరింపబడెను. ప్రక్క గదిలో వుండగా తలుపు నుండి చప్పుడు వస్తుండెను. వారు తెలిపిన సంఘటనే వివరించబడుతుంది. వీరు మృత్యువునకు గురైనచో నిన్ను ఎవరు విశ్వసిస్తారని వారు దుఆ చేస్తుండిరి. తావూన్ (మహమ్మారి) గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్ల వార్తనందించిరి. తావూన్ సంకేతము గురించి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం భవిష్యవాణీలలో ఒకటని కూడ తెలుస్తుంది. కాని ఈ తావూన్ వచ్చినప్పుడు, ఏ వ్యక్తి సత్యమును నిరూపించుటకు తావూన్ వచ్చినదో అతడే అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధిస్తు ఇట్లనుచున్నాడు. ఓ అల్లాహ్! వీరు మరణించినచో నిన్ను ఎవరు విశ్వసిస్తారు. కనుక సాధారణ ప్రజల కొరకు విశ్వాసి శాపములు కోరరాదు. ఎందుకనగా వారిని రక్షించుటకే అతడు నిలబడును. సాధారణ ప్రజలను రక్షించుటయే విశ్వాసి కర్తవ్యము. వారినే శపించినచో ఎవరిని రక్షించును. అలాంటప్పుడు దుఆ ఆమోదించబడినచో అందరు చనిపోతారు.

ఇస్లాంను రక్షించుటకే అహ్మదియ్యత్ స్థాపించబడెను. ముస్లిములను రక్షించుటకు, మానవుని వైభవమును తిరిగి ఏర్పాటు చేయుటకు అహ్మదియ్యత్ స్థాపించబడెను. ఎవరినైతే ఉత్తమ స్థానానికి చేర్చాలని మనందరిని నిలబెట్టబడెనో వారికి వ్యతిరేకంగా ఎలా శపనార్థాలు చేయగలము. హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. మీకంటే ఎక్కువ అల్లాహ్ తఆలాకు స్వాభిమానము గలదు. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు అల్లాహ్ తఆలా తన దివ్యవాణిలో ఇట్లు తెలిపెను.

اے دل تو نیز خاطرِ ایناں نگاہ دار     کآخر کنند دعوئے حُبِّ پیمبرم

దాని అనువాదమేమనగా ఓ మా ప్రవక్తా! ఈ ముస్లిములు మిమ్ములను దూషిస్తుంటారు. అయినను నువ్వు వీరితో మంచిగా వ్యవహరించుము. తుదకు నా ప్రవక్త అయిన ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల మాకు అభిమానము గలదని వీరు ప్రకటిస్తున్నారు. ఇందులో అల్లాహ్ తఆలా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనసును ఉద్దేశించి వారి నోటితో పలికిస్తున్నాడు. బహుశః వారు భేరలో ఉపన్యాసము చేసినప్పుడు అందులో ప్రస్తావించారు. మరల ఈ పద్యమును వివరిస్తు మరొక సంఘటనను తెలుపుతున్నారు. ఇంతకు ముందు ప్రస్తావించబడినది వేరే సంఘటన. అది లాహోర్‌లోని సంఘటన. ఇది భేరాలోని సంఘటన. ఇట్లనిరి. అల్లాహ్ తఆలా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు

వస్సలాం మనసును ఉద్దేశించి వారి నోటితో పలికిస్తున్నాడు. ఓ నా హృదయమా! వారి మనసులు బాధ పడకుండా వుండుటకు నువ్వు వారి ఆలోచనలు, మనోభావాలు, కోరికలను గౌరవించుము. నువ్వు విసుగు చెంది శాపములు వేయకూడదు. తుదకు వారికి నీ ప్రవక్త పట్ల ప్రేమ గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో వున్న అభిమానము వల్లనే వారు నిన్ను ఇలా దూషిస్తున్నారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అభిమానము వున్న వల్లనే వారు నిన్ను దూషిస్తున్నారు. ఇదే అసలైన విషయము. మన వ్యతిరేకులలో కొందరు అక్రమంగా వ్యతిరేకిస్తున్నారని మాకు తెలుసు. కాని మరికొందరు వారి వలలో చిక్కుకున్నారు. వాస్తవానికి పాకిస్తాన్‌తో పాటు ప్రపంచములోని ఇతర దేశములలో సైతం అధికులు వారి వలలో చిక్కుకున్నారు. అందుకే వారు మనలను వ్యతిరేకిస్తున్నారు. మనము పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించువారమని వారికి తెలిసినప్పుడు వీరు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించువారని, వీరికి సహకరించండని వ్యతిరేకులే అందురు. ఆ రోజు తప్పక వచ్చును ఇన్‌షాఅల్లాహ్. తుదకు అపోహలు ఎప్పటి వరకు నిలుస్తాయి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లు తెలిపిరి. ఒక ఆంగ్ల రచయిత ఇట్లు వ్రాసెను. మీరు మొత్తం ప్రపంచాన్ని కొన్ని రోజుల కొరకు మోసము చేయగలరు. లేదా మీరు కొందరిని చాల కాలం వరకు మోసము చేయవచ్చును. అంతేగాని మొత్తం ప్రపంచాన్ని మీరు చాల కాలం మోసం చేయలేరు. కేవలం  కొన్ని రోజలు కొరకు మాత్రమే మోసము చేయగలరు. కాని కొందరు వ్యక్తులను సదా మోసము చేయగలరు. ఇది నిజమే. కాని మీరు సర్వ లోకాన్ని ఎల్లప్పుడు మోసము చేయలేరు. వంద శాతం ప్రజలు కొన్ని రోజుల కొరకు అపోహకు గురి కావచ్చును లేదా పది శాతం మంది ఎల్లప్పుడు మోసమునకు గురి కావచ్చును. కాని మొత్తం ప్రపంచమే ఎల్లప్పటికి అపోహకు గురయ్యే అవకాశము లేదు. ఇదే వాస్తవము. సత్యము క్రమ క్రమంగా బహిర్గతమగుతుంది. మనము చూసినచో ఇంతుకుముందు మోసానికి  గురైనవారే, వీరి మాటలు విన్నవారే కొందరు అహ్మదీయులుగా మారుతున్నారు. జమాఅత్ సంఖ్య పెరుగుతున్నది. ఎక్కడి నుండి పెరుగుతున్నది. గతములో వ్యతిరేకులుగా వున్న ప్రజల నుండే మన సంఖ్య పెరుగుతున్నది. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 33, పుట 221-223, ఖుత్బా జుమా, దివి జులై 18, 1952)

ఏదో ఒక రోజు ఈ వ్యతిరేకత అంతమైపోవును. ఇన్‌షాఅల్లాహ్. వీరిలో నుండే ప్రజలు వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో పాల్గొందురు. చాలా మంది నాకు కూడా వ్రాస్తారు. ఇప్పటికి వ్రాస్తుంటారు. వ్యతిరేకత తర్వాత దుఆలు చేయండి లేదా లిటరేచర్ చదవండని మాకు చెప్పబడగా మేము దుఆ చేశాము, లిటరేచర్ చదివినాము. తద్వారా మాకు వాస్తము తెలిసినది. కావున ఇప్పుడు మేము బైఅత్ చేయదలచితిమి, బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినాము. ఇది మొదటి నుండి కొనసాగుతుంది. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ కూడ వ్రాశారు. చాలా మంది ఇలా ఉత్తరముల ద్వారా తెలిపినారని ఇతర ఖలీఫాలు కూడ వ్రాశారు. ఇప్పటికి ఇదే కొనసాగుతున్నది.

ఈ మౌల్వీలు మనకు విరుద్ధంగా వ్యాఖ్యానము చేస్తున్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రత్యేకంగా మనము ఏ శ్రేణిలో సందేశము అందించుట కష్టమో అక్కడ వీరు అహ్మదియ్యత్ ప్రచారము చేస్తున్నారు. వీరు మన పని మన లాభము కొరకు చేస్తున్నారు. మనము వీరి కొరకు కూడ దుఆలు చేస్తున్నాము. వీరిలో ఇసుమంత మంచితనము వున్నను అల్లాహ్ తఆలా వారికి తెలివి తేటలు ప్రసాదించుగాక! ఇదేవిధంగా సాధారణ ప్రజలు, అమాయక ముస్లిములను అల్లాహ్ తఆలా వారి కుట్రల నుండి రక్షించాలని ఎక్కువ దుఆ చేయవలెను.

ఏదిఏమైనప్పటికి వీరు మన లాభము కొరకు వ్యతిరేకిస్తున్నాను. ఇంతకు ముందు అందని చోట లేదా మన ద్వారా అందలేని చోట వీరు అహ్మదియ్యత్ సందేశము అందిస్తున్నారు. తద్వారా అక్కడి ప్రజలలోని కొందరు సంప్రదింపులు జరుపుతారు. కావున దుఆ చేయుట, సహనము పాటించుటయే మన కర్తవ్యము. ఇదే ఉత్తమమైన మార్గము. దీని ద్వారనే మనకు ఇన్‌షాఅల్లాహ్ సఫలము లభించును. ఒక ముస్లిం కొరకు తమ ఆలోచనలను, మనోభావాలను కల్మషం లేకుండా వుంచుటయే మన బాధ్యత. అల్లాహ్ తఆలా వారికి సద్బుద్ధి ప్రసాదించాలని, వీరు ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించవలెనని, గుర్తించాలని దుఆలు చేయండి.

---ఖుత్బా సానియా----

(2వ పేజి తరువాత) అతని ముఖ కాంతి కిరణాలు ప్రజలను ఆకర్షించును.” హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. “నాకింకా గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో వేలాది మంది (ఇక్కడికి) ఖాదియాన్ వచ్చినారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూచినప్పుడు ఈ ముఖము అసత్యులది కాదని అనిరి. వారు వారి నోట ఒక్క అక్షరము కూడ వినకుండానే విశ్వసించిరి''. (అల్లాహ్ తాలా కె రాస్తేమేం తకాలీఫ్-అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 96)

ఈ ఉదాహరణలు నేడు కూడ మనకు కనిపించుచున్నవి. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రమును చూచి ఇది అసత్యుల ముఖము కాజాలదని బైఅత్ చేసినామని నాకు అనేక ఉత్తరములు వచ్చుచుండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారని మరల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు ప్రస్తావించిరి. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలు చేరినారు. ఇట్లనిరి. “నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అనేక సార్లు విన్నాను. వారిట్లనేవారు. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలున్నారు. మొదటి రకము ఏమనగా నా ప్రకటనను అర్థము చేసుకొని, గమనించి అహ్మదీయులైనారు''. (ఆ కాలములో ఇస్లాం స్థితి చాలా చెడిపోయి యుండెను. ముస్లిముల ఐక్యత పూర్తిగా విచ్ఛిన్నమై యుండెను. అందుకే వివిధ రకముల వ్యక్తిత్వములు ఏర్పడెను. ఆ వివిధ రకముల వ్యక్తిత్వములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనను విని, జమాఅత్ సిద్ధమగుచు చూచి, స్వీకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి స్థితులను వివరించుచున్నారు. వారు మూడు రకాలు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మొదటి రకము వారి గురించి ఇట్లంటున్నారు.) వీరు నా ప్రకటటను అర్థము చేసుకొని ఆలోచించి అహ్మదీయులైనారు. “నా అవతరణ ఉద్ధేశమేమిటో వారికి తెలుసు. గతములో సందేశహరుల జమాఅత్‌లు ఏ విధముగా త్యాగములు చేసినవో మనము కూడ త్యాగములు చేయవలెనని వారికి తెలుసు.

కాని మరొక రకము ఏమనగా వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారి వలన మాత్రమే మన జమాఅత్‌లో చేరినారు''. (వారికి అవతరణ ఉద్ధేశము తెలియదు. కాని వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినారని మాత్రమే బైఅత్ చేసినారు. ఇట్లనిరి) “వారు వారి ఉపాధ్యాయులుగా యుండిరి. వారిని గౌరవనీయ, వివేకులుగా భావించేవారు. మౌల్వీ గారు అహ్మదీ అయినందున రండి మనము కూడ అహ్మదీలగుదామని వారనిరి. మన సంస్థతో వారి బంధము మౌల్వీ గారి వలన ఏర్పడినది. సంస్థ వివేకము, ఉద్ధేశమును వారు అర్థము చేసుకోలేదు.

వీరు కాక మరో మూడో రకమైన వర్గము కొందరు యువకులది. వారి హృదయములో ధార్మికంగా కాక పోయినా జాతీయంగా ఇస్లాం బాధ యుండెను. (అనగా ధార్మికంగా ఎలాంటి బాధ లేకుండెను. కాని ముస్లిముల స్థితి చూచి ఒక వర్గము, సంస్థ యుండవలెనని కోరిరి. కనుక ఇటువంటి వారు కూడ జమాఅత్‌లో ప్రవేశించిరి. కాని ధర్మముపై అధిక శ్రద్ధ గలదని తర్వాత వారు చూచినప్పుడు వారిలోని అనేకులు వివిధ సమయములలో విడిపోయిరి. ద్వితీయ ఖిలాఫత్ సమయములో కూడ వారిలోని అనేకులు విడిపోయిరి.

నేడు కూడ ముస్లిములలో నుండి నవయువకులు ఉద్రేకము కలిగి యున్నారు. తప్పుడు మార్గములో ఉగ్రవాద సంస్థలలో చేరి కేవలము ముస్లిముల జాతీయ గుర్తింపు కొరకు జాతీయంగా మన కొరకు ఒక సంస్థ, ఒక వర్గము యుండవలెనని వారు భావింతురు. కాని వారికి ధార్మికంగా ఏమియును తెలియదు. ఇరాక్, సీరియా నుండి అందుచున్న నివేదికలలో ఇట్లుండును. వారి అనేక కార్యముల గురించి ఇవి ఖుర్‌ఆన్, హదీసు ప్రకారము లేవని అడిగినచో మాకీ విషయము తెలియదని వారందురు. మాకు చెప్పిన విధముగా, దీని ద్వారా ముస్లిముల ప్రత్యేకత ఏర్పడుచున్నది. దీనిని మేము ఇస్లాం పేరున స్థాపించవలెను. ఇటువంటి వారు కూడ యుందురు. జాతీయంగా మేము ఏకము కావలెనని వారు కోరుదురని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.) “వారిలో ఒక వర్గము యుండవలెను. కొన్ని సంస్థలు ఏర్పాటై పాఠశాలలు జారీ కావలెను.” (కొందరు జాతీయపరంగా సత్కార్యములు చేయదలతురు) “కాని సాధారణ ముస్లిముల కొరకు ఒక వర్గము ఏర్పాటు చేయుట వారికి అసాధ్యమైనందున మన వద్ద నున్న ఒక సమూహమును చూచి వారు మన వైపు వచ్చిరి. పాఠశాలలు ఏర్పాటై ప్రజలు పట్టాలు పొందవలెనని వారు కోరుచున్నారు. అందుకే వారు మన జమాఅత్‌ను ధర్మము కాదు, ఒక సంస్థగా భావింతురు. ప్రపంచములో ప్రగతికి భావించు మార్గములు వేరు. ధర్మములో

ప్రగతికి భావించు మార్గములు వేరు. సంస్థలు ఒక రకంగా ప్రగతి చెందును, ధర్మము మరో రకంగా ప్రగతి చెందును. ధర్మ ప్రగతికి ప్రవర్తనలను చక్కదిద్దుట అనివార్యము.” (ప్రవర్తనలు సరి అగుట, గొప్ప ప్రవర్తనలు యుండుట ధర్మ ప్రగతికి అనివార్యము.) “త్యాగము, అంకిత భావము ఏర్పాటు కావలెను. నమాజులు చదువవలెను.” (తద్వారా ఆధ్యాత్మికతలో ప్రగతి కలుగును) “ఉపవాసములు యుండవలెను. అల్లాహ్ తాలాపై నమ్మకము పెంచవలెను. అతని వినమ్రత, విధేయతకై ప్రతిజ్ఞ చేయవలెను. మనము అన్ని విషయములు మాట్లాడినచో ప్రపంచ దృష్టిలో మనము పిచ్చివారమగుదుము. కాని అల్లాహ్ దృష్టిలో మన కంటే గొప్ప వివేకవంతులు ఎవరుండరు. ముస్లిములు ఆర్థిక త్యాగములు చేసినప్పుడు దాంబికులు ముస్లిములను అవివేకులని అందురని పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. నగదును వృధా చేయుచున్నారు. తమ నగదును ఏదేని మంచి కార్యములో వినియోగించు తెలివి లేదు. ఏదేని విధముగా వారు సమయములను త్యాగము చేసినప్పుడు వీరు పిచ్చివారని అందురు. తమ సమయమును నాశనము చేయుచున్నారు. వీరు ప్రగతి ఎలా సాధింతురు. అనగా ముస్లిములను వారు అవివేకులు లేదా పిచ్చివారందురు. ఈ రెండు నామములే వారు ముస్లిములకు పెట్టియుండిరి. కాని తర్వాత ఈ అవివేకులే ప్రపంచ ఉపాధ్యాయులుగా ఎదిగిన విషయమును గమనించుము. కనుక దాంబికులు అవివేక పద్ధతి అని అంటున్న ఆ ఆవివేక పద్ధతిని మన జమాఅత్ అవలంభించనంత వరకు దానికి సఫలము లభించదు. అవసరమొచ్చినప్పుడు మీరు అబద్ధము కూడ చెప్పదలచినచో, అవసరమొచ్చినప్పుడు కుట్ర కూడ చేయదలచినచో, అవసరమొచ్చినప్పుడు మోసముతో పని చేయదలచినచో, అవసరమొచ్చినప్పుడు చాడీలు చెప్పి కూడ లబ్ది పొందదలచి కూడ సఫలము లభించవలెనని ఆశించినచో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానము చేసిన సఫలము మీకెన్నడు లభించదు. ఈ విషయములు ప్రాపంచిక సంస్థలలో పనికి వచ్చును కావచ్చు.” (కుట్ర కూడ, మోసము కూడ, చాడీలు కూడ, నిందారోపణ కూడ, ఒకరు మరొకరి పాదములను వెనక్కి లాగుట కూడ) “కాని వీటి వలన ధర్మములో శుభము కలుగక అల్లాహ్ తాలా శాపము పడును.”

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 19 పుట 686-688, అల్‌ఫజల్ దినపత్రిక 27 సెప్టెంబర్ 1938 పుట 3)

కనుక సర్వ గొప్ప సత్‌ప్రవర్తనలు, ఆధ్యాత్మికతలో అభివృద్ధి అను విషయములు ధార్మిక జమాఅత్‌లలో యుండవలెను. కనుక ప్రతి అహ్మది తన విశ్వాస ప్రమాణములను, ఆధ్యాత్మిక ప్రమాణములను గొప్ప స్థాయికి చేర్చవలసిన అవసరమున్నది.

తాలీముల్ ఇస్లాం ఉన్నత పాఠశాల స్థాపన నేపథ్యము, అవసరము గురించి వివరించుచు ఒక సంఘటన వారిట్లు తెలిపిరి. ఒకప్పుడు తాలీముల్ ఇస్లాం కళాశాల ప్రారంభమైనది. ఇన్ని లక్షల రూపాయలు మాకు వెంటనే కావలెనని అప్పుడు ఆలోచించుచుంటిమి. కళాశాల నడుపుటకు ఇన్ని లక్షల సంవత్సర ఆదాయము అవసరముండును. లక్షలలో ప్రణాళికలు రూపొందించుచుంటిమి. అప్పటి ఆ స్థితి గురించి వారిట్లు తెలిపిరి. “వాస్తవానికి ఒకప్పుడు ఉన్నత పాఠశాల కొనసాగించుట కూడ కష్టముండెను. ఇక్కడ ఖాదియాన్‌లో ఆర్యుల ప్రాథమికోన్నత పాఠశాల యుండెడిది. ఆరంభములో ఇందులో మన విద్యార్థులు కూడ పోవడం మొదలు పెట్టిరి. మీరు మాంసము భుజించకూడదని ఆర్య ఉపాధ్యాయులు బోధించడం మొదలు పెట్టిరి.” (హిందువులు మాంసము భుజించరు.) “మాంసము భుజించుట హింస అనబడును. ఇస్లాంపై దాడులు జరిగే విధముగా వారు విమర్శలు చేసేవారు. విద్యార్థులు పాఠశాల నుండి వచ్చి ఆయా విమర్శలను తెలిపేవారు.” (ఇట్లనిరి) ఇక్కడ ఖాదియాన్‌లో ఒక ప్రాథమిక పాఠశాల యుండెడిది. అందులో కూడ దాదాపు ఉపాధ్యాయులు (టీచర్ల)లందరు ఆర్యులే వచ్చేవారు. ఈ విషయములనే బోధించేవారు. మొదటి రోజు నేను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం కొరకు పోయినప్పుడు (అనగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తమ గురించి చెప్పుచున్నారు. నేను ప్రాథమిక పాఠశాలకు విద్యాభ్యాసం కొరకు పోయినాను) మధ్యాహ్నము నా కొరకు అన్నము వచ్చెను. నేను పాఠశాల నుండి బయటికి వచ్చి మధ్యాహ్న భోజనము కొరకు పాఠశాల ఆవరణలో ఒక వృక్షపు నీడన నేను కూర్చున్నాను. నాకింకా మంచిగా గుర్తున్నది. ఆ రోజు కాలేయము వండబడినది. నేను భుజించుటకు దానినే పంపిరి. అప్పుడు మియా అబ్దుల్లాహ్ గారి తండ్రి కీ.శే. మియా ఉమర్‌దీన్ గారు అదే పాఠశాలలో చదివేవారు. కాని వారు పై తరగతిలో చదివేవారు. నేను మొదటి తరగతిలో యుంటిని. నేను భుజించుటకు కూర్చొనగా వారు కూడ వచ్చిరి. వాస్తవానికి వారు ముస్లిములైనను నన్ను చూచి నీవు మాస్ (మాంసము) తింటున్నావా అని అనిరి. ఎందుకనగా ఆర్య ఉపాధ్యాయులు మాంసము తినుట హింస, అతి దుష్టమైన కార్యమని బోధించిరి. మాస్ అను పదమును నేను మొదటి సారి వారితో వినియుంటిని. అందుకే మాంసము అంటున్నారని నేను అర్థము చేసుకోలేక పోతిని. ఇది మాంసము కాదు కాలేయమని నేనంటిని. మాస్ అనగా మాంసమని వారనిరి. ఈ విధముగా మాస్ అను పదమును నేను మొదటి సారి వారి నోట వింటిని. మాంసమును తినుట చాలా దుష్టమైన కార్యము, దాని నుండి దూరముండవలెననే విధముగా వింటిని. సారాంశమేమనగా ఆర్య ఉపాధ్యాయులు ఇటువంటి విమర్శలు చేసేవారు, బాలలు ఇంటికి వచ్చి వారీ విమర్శలు చేయుచున్నారని తెలిపేవారు. తుదకు ఈ విషయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు చేరినది. ఏది ఏమైనప్పటికి జమాఅత్ త్యాగము చేసి ఒక ప్రాథమిక పాఠశాల స్థాపించవలెనని వారనిరి. ఇలా ప్రాథమిక పాఠశాల ప్రారంభమయ్యెను. మన జమాఅత్ చాలా గొప్ప లక్ష్యమును పొందినదని భావించబడెను. ఈ కాలములోనే మా బావ నవాబ్ ముహమ్మద్ అలీ గారు ప్రస్థానము చేసి ఖాదియాన్ వచ్చేసిరి. వారికి పాఠశాలల అతి ఉత్సాహము యుండెను. అందుకే వారు మాలియర్ కోట్లలో కూడ ఒక ప్రాథమికోన్నత పాఠశాల స్థాపించియుండిరి. ఈ పాఠశాలను ప్రాథమికోన్నతగా మార్చవలెనని నా కోరిక అని వారనిరి.” (అనగా ఖాదియాన్ దానిని) నేనక్కడ పాఠశాలను మూసి వేసి అదే సహాయమును ఇక్కడ చెల్లింతును. తద్వారా ఖాదియాన్‌లో ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటయ్యెను. తర్వాత కొంత నవాబ్ ముహమ్మద్ అలీ గారి ఆసక్తి, కొంత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారి ఉత్సాహము వలన ఇక్కడ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించబడెను. కనుక ఇక్కడ ఉన్నత పాఠశాల ప్రారంభమయ్యెను. ఇది నామమాత్రపు ఉన్నత పాఠశాలగా యుండెను. ఎందుకనగా ఇందులో బోధించేవారు ఇంట్రన్స్ ఉత్తీర్ణులైన వారుండిరి. బహుశా కొందరు ఇంట్రన్స్ అనుత్తీర్ణులైనవారు కూడ యుండిరి. కాని ఏదో ఒక రకంగా ఉన్నత పాఠశాల పేరు వచ్చెను. ఎకువ ఖర్చు చేసే స్థోమత జమాఅత్‌నకు లేకుండెను. ఆలోచన కూడ వచ్చే అవకాశము లేకుండెను. తుదకు ఒక సమయములో ప్రభుత్వము పాఠశాల, హాస్టల్ల నిర్మాణము వైపు అధిక దృష్టి సారించెను. కనుక పాఠశాల, హాస్టల్ల నిర్మాణము చేయువారికి ప్రభుత్వము సహాయము చేయుననే సమయము వచ్చెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) హయాంలో ఇది పాఠశాలతో పాటు హాస్టల్‌గా మారినది. క్రమ క్రమంగా సిబ్బందిలో నైపుణ్యత ఏర్పడినది. విద్యార్థులు చదువుకొనసాగిరి. మొదట 150 యుండగా తర్వాత 3,4 వందలైనారు. అనంతరం 7,8 వందలు కూడ అయినారు. సుదీర్ఘ కాలము వరకు ఈ సంఖ్య కొనసాగెను. 3,4 సంవత్సరములలో ఒక్కసారిగా ప్రగతి చెంది 8 వందల నుండి 17 వందలకు చేరుకొనెను. వెయ్యి కంటే ఎక్కువ అమ్మాయిల సంఖ్య అయినదని నేను విన్నాను. అనగా బాల, మాలికలను కలిపినచో మూడు వేల వరకు సంఖ్య చేరును. తర్వాత మదర్స అహ్మదియ్య, కళాశాల కూడ ఏర్పాటైనవి. నా గత పిలుపు వలన మదర్స అహ్మదియ్యలో కూడ విద్యార్థుల సంఖ్య పెరగడం మొదలైనది. 25, 30 విద్యార్థులు ప్రతి సంవత్సరం రావడం మొదలైనారు. ఈ పరంపర కొనసాగినచో మదర్స అహ్మదియ్య, కళాశాల విద్యార్థుల సంఖ్య 6,7 వందలకు చేరును. లేదా అంత కంటే ఎక్కువే అగును. ఈ విధముగా మనకు ప్రతి సంవత్సరం వంద ముబల్లిఘ్‌లు లభింతురు. ఇంత మంది ముబల్లిఘ్‌లను సిద్ధము చేయవనంత వరకు మనము ప్రపంచములో సరిగ్గా పని చేయలేము.” (ఇది కనీస సంఖ్య. అల్లాహ్ తాలా కృపానుసారము ఇప్పుడు వందలు అగుచున్నారు) “క్రీ.శ.1944లో నేను కళాశాలకు పునాది వేసియుంటిని. ఎందునగా మన భావి తరాల ఉన్నత విద్య మన చేతిలో యున్నది. ఒకప్పుడు మన జమాఅత్‌లో చాలా చిన్న పదవి, అతి కొద్ది ఆదాయము గల వారుండేవారు.” (నిస్సందేహముగా దీనితో జమాఅత్ చరిత్ర కూడ తెలియును.) నిస్సందేహముగా కళాశాలలో చదివేవారు కూడ కొందరు అహ్మదీయులైనారు. కాని వారు అరుదుగా భావించబడిరి. అతి కొందరు తప్ప గొప్ప పదవీదారులు, అధిక ఆదాయము అర్జించువారు జమాఅత్‌లో చాలా తక్కువే యున్నారు. ఒక వ్యాపారస్తులు సేట్ లబ్దుర్రహ్మాన్ హాజి అల్లాహ్ రఖా గారు మద్రాసి యుండిరి. కాని వారి వ్యాపారము కూడ క్షీణించెను. వారి తర్వాత షేఖ్ రహ్మాతుల్లాహ్ గారు గడిచిరి. వారు తప్ప మరెవ్వరు గొప్ప వ్యాపారస్తులు మన జమాఅత్‌లో లేకుండిరి. ఏ ఉన్నత పదవి గల వ్యక్తి కూడ లేకుండెను. హజ్రత్ ఖలీఫా అవ్వల్ ఒక సారి నాతో ఇట్లనిరి. చూడు బాబు! సందేశహరులను ఆరంభములో పెద్ద వ్యక్తులు విశ్వసించరని ఖుర్ఆన్, హదీస్ ద్వారా తెలియును. కనుక మన జమాఅత్‌లో ఏ పెద్ద వ్యక్తి లేకపోవడం కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు

నిదర్శనము. ఒక్క ఈ.ఏ.సి. మన జమాఅత్‌లో లేదు. ఈ విధముగా ఇ.ఏ.సి (ఇది ప్రభుత్వ ఉద్యోగుల విధానములో అసిస్టెంట్ కమీష్నర్‌ను అందురు కావచ్చు) చాలా పెద్ద వ్యక్తిగా భావించబడేది." హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. కానిప్పుడు చూడుము. ఈ.ఏ.సి.లు వీధులలో తిరుగుచున్నారు. వారి వైపు ఎవరు కన్నెత్తి కూడ చూడరు. ఒకప్పుడు మన జమాఅత్‌లో పెద్దవారు చాలా తక్కువ యుండిరి. తుదకు మన జమాఅత్‌లో ఏ పెద్ద వ్యక్తి లేదు. మన జమాఅత్ ఒక్క ఈ.ఏ.సి.ని కూడ భరించలేదని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ అనిరి."

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 27 పుట 150-153)

నేడు అల్లాహ్ కృపానుసారము ప్రపంచములో వందలాది పాఠశాలలు, కళాశాలలు జమాఅత్ నడుపుచున్నది. అల్లాహ్ కృపానుసారము ప్రపంచములోని వివిధ దేశములలో పెద్ద పెద్ద నిపుణులు, అధికారులు యున్నారు. అహ్మదీయులు దేశ పార్లమెంట్ సభ్యులుగా కూడ యున్నారు. విధేయతలో కూడ క్రియాశీలకంగా యున్నారు. ప్రాపంచికములోనే కాదు ఆధ్యాత్మికతలో కూడ ముందున్నారు. ఆఫ్రీకాలోని పలు దేశములలో కొందరు అహ్మదీయులు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను నిర్వహించుచున్నారు. ఇది కూడ అల్లాహ్ శుభములలో ఒక శుభము. ఏ విధముగా అల్లాహ్ ప్రగతి అందించుచున్నాడు.

ప్రారంభ అహ్మదీయులు ఎదుర్కొన్న కఠినములను, చాలా ఆరంభ కాలములోని దైవానుగ్రహములను వివరించుచు వారిట్లనిరి. "ఒకప్పుడు అహ్మదియ్యా జమాఅత్‌ను నలు వైపుల నుండి హింసించేవారు." "అహ్మదీయులను హతమార్చుట, వారి గృహములను దోచుకొనుట, వారి ఆస్తులను వశపరచుకొనుట, వారి స్త్రీలకు విడాకులు ఇవ్వకుండానే మరో చోట వివాహము చేయుట ధర్మబద్ధమే కాదు, పుణ్యకారణమని మౌల్వీలు తీర్పు నిచ్చిరి. (నేడు కూడ ఇది జరుగుచున్నది. కాని ఆ కాలములో చాలా బీదలుండిరి. చాలా కఠినముగా వ్యవహరించేవారు. ఈ వ్యవహారము మౌల్వీలతో ఎల్లప్పుడు జరిగినది. నేటి వరకు కొనసాగుచున్నది. కాని ఆ కాలములో జమాఅత్ అతి తక్కువ వున్నందున కఠినము తారాస్థాయికి చేరి యుండెను. ఇట్లనిరి) తమ ఆశ, ఈర్ష్యలను పూర్తి చేసుకొనుటకు సాకులు వెతికే దుష్టులు, దురుద్దేశులు ఈ తీర్పును పాటించడం మొదలు పెట్టిరి. (నికాహ్ చేసుకోకుండానే స్త్రీలను ధర్మబద్ధం చేసుకొనిరి. అనగా అహ్మదీయుల నుండి విడాకులిప్పించి తాము నికాహ్ చేయించుకొనిరి. ఇట్లనిరి.) "అహ్మదీయులు గృహముల నుండి వెడలగొట్టబడి ఉద్యోగముల నుండి తొలగించబబడుచుండిరి." (అహ్మదీయులు గృహముల నుండి వెడలగొట్టబడి ఉద్యోగముల నుండి తొలగించబడుచుండిరి.) "వారి ఆస్తులను బలవంతముగా వశపరచుకొనుచుండిరి. అనేకులు ఈ జగడమాడువారితో మోక్షము పొందే స్థితి కనిపించక విధి లేక ప్రస్థానము చేసేవారు. ప్రస్థానమునకు ఖాదియానే వారికి కనిపించేది. వారు ఖాదియాన్ రావడంతో అతిథుల ఖర్చులు మరింత ప్రగతి చెందినవి." (పెరిగినవి. "అప్పుడు జమాఅత్ ఒక్క వెయ్యి రెండు వెయ్యిల వరకు ప్రగతి చెందెను. కాని వారిలో ప్రతి ఒక్కరు హింసకు గురయ్యేవారు". (జమాఅత్ సంఖ్య ఒక్క వెయ్యి రెండు వేల వరకు చేరి యుండెను. కాని ప్రతి ఒక్కరు శత్రువు హింసకు గురయ్యేది) "ఒక్క వెయ్యి రెండు వేల మంది అనుక్షణం తమ ప్రాణము, తమ గౌరవము, తమ ఆస్తి, తమ ధన రక్షణ వ్యాకులతలో యుండేవారు, దివారాత్రులు ప్రజలతో చర్చలు, వివాదములలో నిమగ్నమై యుండేవారు. ప్రపంచమంతటా ఇస్లాం ప్రచారము కొరకు వారు ధనము చెల్లించుట, ధర్మము నేర్చుకొనుటకు ఖాదియాన్ వచ్చేవారి కొరకు అతిథ్య భారమును మోయుట, ఇంకా తమ పీడిత వలస సోదరుల ఖర్చులను భరించుట ఒక ఆశ్చర్యకరమైన విషయము." (ఈ చరిత్ర కూడ మనకు తెలిసియుండవలెను. సాధారణ విషయము కాదు) "వందలాది మంది రెండు పూటలు జమాఅత్ సంత్రంలో భోజనం చేసేవారు. పలువురు ఇతర నిరుపేదల అవసరముల ఏర్పాటు కూడ చేయవలసి వచ్చును. ప్రస్థానము చేసి వచ్చేవారి అధిక సంఖ్య, అధిక అతిథుల వలన అతిథి గృహము కాక ప్రతి ఒక్కరి గృహములో (ఖాదియాన్‌లో) అతిథి గృహముగా మారేది." "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహములోని ప్రతి గది శాశ్వత అతిథి గృహముగా మారేది." (అనగా ప్రతి గదిలో కుటుంబము నివాసముండెడిది. అనగా ఒక్కొక్క గది ఒక్కొక్క కుటుంబమునకు లభించియుండెను. గృహముగా మారి యుండెను.) "అందులో ఎవరో ఒకరు వలసదారులు, కుటుంబము యుండెడిది. అనగా భారము మానవుని శక్తి కంటే మించి పెరిగి యుండెను. ఉదయించు ప్రతి ఉదయము తనతో క్రొత్త క్రొత్త ఆపదలను, క్రొత్త క్రొత్త బాధ్యతలను తీసుకొని వచ్చేది. అస్తమించు ప్రతి సాయంత్రము తనతో క్రొత్త క్రొత్త ఆపదలు, బాధ్యతలను తీసుకొని వచ్చును. కాని أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ మధురమైన గాలి అన్నిటిని కట్టెపుల్ల వలే మటుమాయము చేసేది. జమాఅత్ భవనములను పెకిలి వేయుదుమని హెచ్చరించిన మేఘములను కొద్ది సమయములోనే అల్లాహ్ కృప, దయ రూపంలో మారిపోయేది. వాటి ఒక్కొక్క చినుకు కురుస్తూ أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ ద్వారా ధైర్యము కల్పించేది."

(దావతుల్ అమీర్ - అన్వారుల్ ఉలూమ్ సంపుటి 7 పుట 565, 566)

అనగా ఇంత కఠిన పరిస్థితిలో కూడ అల్లాహ్ మాకు సరిపోవును, పరిస్థితులు إن شاء الله మారిపోవునని నమ్మకముండేది. నేడు కూడ పాకిస్తాన్‌లో ప్రత్యేకముగా ఇతర దేశములలో పరిస్థితులు ఇబ్బందికరముగా యున్నవి. అయినను అప్పటి భీకర స్థితి లేదు. ఆర్థికముగా కూడ మెరుగ్గా యున్నారు. ఇతర ఏర్పాట్లు కూడ అల్లాహ్ తాలా కృపానుసారము చాలా మెరుగ్గా యున్నవి. అల్లాహ్ శుభములు బహిర్గతమగుచున్నవి. అల్లాహ్ తాలా కృపానుసారము అహ్మదియ్యత్ ప్రపంచ కోణములకు వ్యాపించినది. ప్రస్థానము చేసి ఒక్క చోట ఏరడం లేదు. అహ్మదీయులు ప్రపంచములో వ్యాపించుచున్నారు. కొరత ఏర్పడినచో బయటకు వెళ్లగా అల్లాహ్ తాలా కృపానుసారము సౌకర్యములు కలుగుచున్నవి. కొన్ని ఆపదలు వచ్చినను أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ ఆదుకొనును. నేడు కూడ మనకు ఆసరాగా నిలుచుచున్నది. ప్రపంచ నలు మూలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్రములు కొనసాగుచున్నవి. మనము అల్లాహ్‌తో స్మరించినచో అల్లాహ్ ఎన్నడు వీడలేదు, إن شاء الله వీడడు కూడ. నిస్సందేహముగా త్యాగములు సమర్పించవలసి యుందును. అహ్మదీయులు అల్లాహ్ కృపానుసారము ఇచ్చుచున్నారు కూడ. కాని ప్రతి త్యాగము మనకు ఒక నూతన మార్గమును చూపును. అల్లాహ్ ప్రసాదించుటలో ఎలాంటి లోపము రానివ్వడు.

దైవ రక్షణ మహిమ గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సంఘటన ఇట్లు తెలిపిరి. "దైవ రక్షణ ఉదాహరణలో భాగంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములోని ఒక సంఘటనను ప్రస్తావింతును. లా కాలెజ్ లాహోర్ ప్రిన్సిపల్ కుంవర్ సేన్ తండ్రికి హజ్రత్ గారితో సత్సంబంధముండెను. ఎంత వరకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఎప్పుడైనా నగదు అవసరమున్నచో వారితో రుణము తీసుకునేవారు. (ఈ కుంవర్ సేన్ గారు హిందువులు.) వారికి కూడ హజ్రత్ గారి పట్ల ఎంతో అభిమానముండెను.

జీలం వాజ్యములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరపున వాదించాలని వారు తమ కుమారునికి టెలిగ్రామ్ పంపిరి. ఈ అభిమానమునకు కారణమేమనగా యవ్వనంలో వారు మరి కొందరు మిత్రులతో కలిసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట సియాల్కోట్‌లో నివాసముండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అనేక సంకేతములను చూచిరి. ఆ సంకేతములలో ఒక సంకేతము ఏమనగా ఒక రాత్రి వారు (అ) మిత్రులతో కలిసి నిద్రించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రాత్రి నిద్ర లేచిరి. గృహములో ప్రమాదమున్నదని వారికి ఆలోచన కల్పించబడెను. మిత్రులందరిని లేపి గృహములో ప్రమాదమున్నది, కనుక బయటికి వెళ్లవలెనని అనిరి. నిద్ర వలన మీకు అనుమానము కలిగినదని మిత్రులందరు మరల నిద్రించిరి. కాని వారి ఆలోచన పెరిగినది. మరల మిత్రులను లేపి పై కప్పులో బెనికిన శబ్దము వచ్చుచున్నది. గృహమును ఖాళీ చేయాలని అనిరి. మీరు మా నిద్రను ఎందుకు పాడు చేయుచున్నారు. కొన్ని కట్టెలలో ఇటువంటి శబ్దము కీటకముల వలన వచ్చును. ఇది సాధారణ విషయమేనని మిత్రులనిరి. సరే మీరు నా మాట వినే బయటికి వెళ్లండని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్టుదలతో అనిరి. తుదకు మిత్రులు విధిలేక బయటికి వెళ్లిరి. నా వల్లనే అల్లాహ్ ఈ గృహమును ఇంకా పడకుండా ఆపినాడని వారికి నమ్మకమున్నందున ముందు మీరు బయటికి వెళ్లండి తర్వాత నేను వస్తాను అనిరి. మిత్రులు బయటికి వచ్చిన తర్వాత వారు ఒక్క పాదము మెట్లపై పెట్టగానే పై కప్పు పడిపోయినది. చూడండి! పై కప్పు స్థితిని చూచి ఇది పడునని అర్థము చేసుకొనుటకు వారు ఇంజనీర్ కాదు. ఇంకా వారు బలవంతముగా ప్రజలను నిద్రలేపినంత వరకు పై కప్పు తన స్థానములో అలాగే యున్నది. వారు బయటికి వెళ్లనంత వరకు అది పడిపోలేదు. కాని వారు పాదము లేపగానే పై కప్పు పడిపోయినది. ఇదేదో అనుకోకుండా జరిగినది కాదు. రంక్షించే ఉనికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను రక్షించదలచెను. అందుకే వారు బయటికి వచ్చిన తర్వాతనే అది కుప్పకూలినది. కనుక రక్షించు ఉనికి లక్షణమునకు ఇది సాక్ష్యము. అందుకు ఒక సజీవ సాక్షి గలడు."

(హస్తి బారీ తాలా - అన్వారుల్ ఉలూమ్ సంపుటి 6 పుట 324,325)

(12వ పేజి తరువాత) కూలంకుశముగా వివరిస్తుంది. ఈ క్రమంలోనే ఒక కుటుంబం ఐక్యమత్యతో ఉండడానికి కావలసిన అంశం నుండి అంతర్జాతీయ స్థాయిలో జరువవలసిన సంప్రదింపుల అంశం వరకు మార్గదర్శనం చేస్తుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపారు: పవిత్ర ఖుర్ఆన్‌లో నిష్టాపరతను గూర్చితెలియజేయూ తఖ్వా అనే పదం సుమారు 100కు పైగా రావడం జరిగింది. అంతకు మించికూడ రావచ్చును. ఒకవేళ ఇది కేవలం సాంస్కృతి, సాంప్రదాయాలకు చెందిన ధర్మమే అయినచో మరి అల్లాహ్ తాలా ఎందుకు ఇన్ని సార్లు ఈ పదాన్ని ప్రస్తావించాడు. నిష్టాపరత అనగా దేవుని భయాన్ని, భక్తిని కల్గిఉండడం. మీరు అల్లాహ్ తాలా ఆదేశాలన్నింటిని ఆచరించి చూపాలని అల్లాహ్ తాలాయే స్వయముగా తెల్పుచున్నాడు. మానవ జీవితపు ఉద్దేశమును గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. వమా ఖలఖ్‌తుల్ జిన్న వల్ ఇన్‌సా ఇల్లా లియఅబుదూన్ అనగా మీ జీవితపు ఉద్దేశము కేవలం అల్లాహ్ ముందు మొకరిల్లడమే. అందుకే మీరు ప్రతి రోజు 5 పర్యాయములు నమాజ్ సల్పుము. ఇదే మీ జీవిత ఉద్దేశము. కావున ఖుర్ఆన్ కూడ ఆరాధనలు చేయడమే మన జీవిత ఉద్దేశమని తెల్పినది. అలాంటప్పుడు ఇస్లాం కేవలం ఒక సాంస్కృతి, సాంప్రదాయాల వేదికని, అది ఒక ధర్మము కాదని ఎలా అనగలరు?.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ధర్మపు ఉద్దేశము ఏమిటి?. పవిత్ర ఖుర్ఆన్‌ను చూసినచో ధర్మానికి రెండే రెండు ఉద్దేశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఒకటి మానవున్ని తన సృష్టికర్త సమీపం వరకు తీసుకరావడం. రెండవది ఒక వ్యక్తి మరోవ్యక్తిపై ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలియజేయడం. ఈ రెండు ఉద్దేశాలను తెల్పుచున్నప్పుడు మనం ఇది కేవలం సాంస్కృతి, సాంప్రదాయాల వేదికని ఎలా అనగలము?. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: వారి తప్పుడు అభిప్రాయాలను మీరు ఈ విధముగా దూరం చేయవచ్చును. అనగా దేవుని ముందు మోకరిల్లడమే , అతని ముందు సాష్టాంగం చేయడమే మానవుని జీవిత లక్ష్యమని ఖుర్ఆన్ తెల్పుచున్నదని వారికి తెలియ జేయండి. మీరు రోజు సల్పే 5 పర్యాయముల నమాజ్ వాస్తవానికి మీకు అల్లాహ్ ప్రేమ యొక్క అవసరం అధికముగా ఉన్నది అంతేగాని సాంస్కృతిక ప్రయోజనాలను పొందడం కాదని తెల్పుచున్నదనితెలియ జేయండి.

✿ మరొక బాలిక ఈ విధముగా ప్రశ్నించినది: హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మ " అహ్మదీ బాలబాలికలు కొంత గుర్తింపును తెచ్చుకోవాలి, వారు ఒక నోబల్ బహుమతిని సాధించుటకు ప్రయత్నించాలి.

అందుకు హుజూర్ అన్వర్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు: ఈ విషయాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మగారు తెలిపారు. కాని ఆ విషయాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మ తమ ఒక సమావేశంలో ప్రస్తావించారు. జమాఅత్ అహ్మదియ్య శతాబ్ది వేదుకల సంవత్సరం వస్తున్నది. కావున జూబ్లి సంవత్సరం నాటికి జమాఅత్ అహ్మదియ్యలో కేవలం ఒక అబ్దుస్సలాం గాకుండా డాక్టర్ అబ్దుస్సలాం స్థాయికి సమానమైన వారు సుమారు 100 మంది వరకు తయారు కావాలి అని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు తెలిపారని పేర్కొనడం జరిగింది. కావున వారు కూడ డాక్టర్ అబ్దుస్సలాం గారి స్థాయికి చెందిన వారు అధికముగా ఉండాలనే విషయాన్ని గుర్తుచేశారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ఆ తరువాత నేను కూడ పదే పదే ఈ విషయాన్ని నా కార్యక్రమాలలో, తరగతులలో విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ పరిశోధనలు చేయండని, చివరికి నోబెల్ ప్రైజ్‌ను మీరు లక్ష్యంగా ఎంచుకోండని ప్రోత్సహించాను.

హుజూర్ అన్వర్ మరల ఆ బాలికను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు: నీ మాటను నేను సరి చేశాను. కావున నీ ప్రశ్న ఏమిటో ఇప్పుడు అడుగుము అని అనుమతించగా, ఆ బాలిక వాఖిఫాతే నౌ బాలికలు కూడ పరిశోధనలు చేయవచ్చునా? అని అడిగినది.

ఆ ప్రశ్నకు హుజూర్ అన్వర్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు: మెడికల్ రిసర్చ్‌లోకి వెళ్ళవచ్చును. చారిత్ర పరిశోధనలు చేయవచ్చును, అదే విధముగా ఇతర రంగాలలోకి కూడ వెళ్ళవచ్చును. మీ సామర్థ్యంను బట్టి మీరు ఆయా రంగాలను ఎంచుకోవచ్చును. మీరు ఆ కోవకు చెందినవారైనచో మీరు నిశ్చింతగా పరిశోధనలు చేయవచ్చును. మీరు ఆ స్థాయిని చేరుకోవాలి.

✿ మరొక యువతి ఈ విధముగా ప్రశ్నించినది: నా వివాహం ఒక మురబ్బి సిల్‌సిలాతో జరిగింది. ఒక వాఖిఫే నౌగా మరియు ఒక మురబ్బీ భార్యగా నాపై ఎలాంటి బాధ్యతలు ఉంటాయి?.

ఆ ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యద హుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా సమాధానం ఇచ్చారు: మీ పై రెట్టింపు బాధ్యతలు ఉ ంటాయి. మీరు మీ కుటుంబాన్ని చక్కదిద్దుకుంటూ, మిమ్ములను మీరు ఆదర్శవంతులుగా మలుచుకోవాలి. మురబ్బీ నియామకం ఏ జమాఅత్‌లో జరిగినా కూడ అక్కడి ప్రజలు మిమ్ములను చూస్తుంటారు. మీరు అన్ని అంశాలలో ఆదర్శవంతులుగా నిలబడాలి. నమాజ్‌ల పరంగా, క్రమశిక్షణ పరంగా, మాట్లాడే విధానంను బట్టి, మీ నడవడికను బట్టి, మీరు ధరించే ముసుగు పరంగా, అలా అన్ని అంశాలలో ఒక మురబ్బీ భార్య ఇతరులకు ఆదర్శవంతముగా ఉండాలి. వినయ విధేయతలలోను ఆదర్శవంతముగా ఉండాలి. విధేయతను అధికముగా చూపాలి అని తెలిపారు. ఆ తరువాత ఈ వఖిఫాతే తరగతి 12:40 నిమిషాలకు ముగిసిపోయింది. చివరిలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ విద్యార్థిని లందరికి పెన్నులను బహుకరించారు.

### ❖ కుటుంబ సభ్యుల సమావేశం:- ❖

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యద హుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కార్యాలయంనకు వచ్చారు, తదనంతరం కార్యక్రమము మేరకు జమాఅత్ సభ్యుల కుటుంబాలకు మర్యాధ పూర్వకముగా కలిసే అవకాశాన్ని కల్పించారు.

నేటి ఈ సమావేశంలో 20 కుటుంబాలకు చెందిన 66 మంది సభ్యులు తమ ప్రియతమ ఖలీఫాను మర్యాద పూర్వకముగా కలుసుకొను భాగ్యమును పొందారు, ఆ సభ్యులలో ఆస్ట్రేలియాకు చెందిన బ్లాక్ టౌన్, పేర్త్, డార్విన్, తస్మానియా జమాఅత్‌లకు చెందిన వారు గలరు.

పేర్త్ మరియు డార్విన్ నుండి వచ్చిన కుటుంబాలు సుమారు 5 నుండి 6 గంటలు విమానంలో ప్రయాణం చేసి హుజూర్ కలసుకోవడానికి వచ్చారు.

ఇవియే గాకుండా సౌత్ పెస్సిక్ ధీపముకు చెందిన సోలోమన్ అయి లాండ్‌కు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ కూడ ములాఖాత్ భాగ్యాన్ని పొందారు. ముబల్లిఘ్ సిల్‌సిలా మరియు నాయిబ్ అమీర్ ఘానా గారైన శ్రీ॥ శే॥ హాఫిజ్ అహ్మద్ జిబ్రాయీల్ గారి ద్వారా సోలోమన్ అయి లాండ్‌లో జమాఅత్ వ్యాపించినది. అలా అక్కడ జమాఅత్ ఏర్పడినది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు అక్కడ ఒక పటిష్టమైన జమాఅత్ ఏర్పడినది. జమాఅత్‌కు ఒక స్వంత సెంటర్ కూడ ఉన్నది. ఆ సెంటర్‌లోని కొంత భాగాన్ని మస్జిద్‌గా ఉపయోగిస్తున్నారు. ఘానా దేశానికి చెందిన ఒక ముబల్లిఘ్‌ను ఆ ప్రాంతంలో నియమించారు. హుజూర్‌తో ములాఖాత్ చేసిన వారందరు హుజూర్‌తో కలసి ఫోటో దిగు భాగ్యమును పొందారు. హుజూర్ అన్వర్ గారు విద్యార్థిని విద్యార్థులకు పెన్నును బహుకరించారు. చిన్న పిల్లలకు చాక్లెట్స్ పంచిపెట్టారు. ఈ ములాఖాత్‌ల సమావేశం 1:45లకు ముగిసి పోయింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ మస్జిద్ బైతుల్ హుదాకు విచ్చేసి జొహర్ మరియు అసర్ నమాజ్‌లను కలిపి చదువించారు.

### ❖ వివాహముల ప్రకటన:- ❖

నమాజ్ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఒక వివాహా ప్రకటన చేశారు.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

వివాహా ఖుత్బా మరియు వివాహ సమయంలో పఠించే సూక్తులను చదివి వినిపించిన తరువాత హుజూర్ అన్వర్ ఇలా ప్రసంగించారు. ఇప్పుడు నేను ఒక వివాహపు ప్రకటన చేయుచున్నాను. ఈ వివాహం ముబష్షిర్ మజీద్ బాజ్వా మురబ్బి సిల్‌సిలా గారి కుమార్తే అయినా లబ్నా సూసన్ బాజ్వా గారిది. వీరి వివాహం ముబారక్ మజీద్ బాజ్వా గారి కుమారుడైన ముహమ్మద్ ఫాతిహ్ బాజ్వా గారితో ఒక లక్ష పాకిస్తాన్ కరెన్సీల హఖ్ మెహ్‌ర్‌తో నిశ్చయించబడింది.

నిఖా మరియు వివాహంల పునాది నిష్టాపరతపై ఉన్నప్పుడే అవి విజయవంతమవుతాయి. అందుకే అల్లాహ్ తాలా పదే పదే నిష్టాపరతను అలవర్చుకోండి, నిష్టాపరతను అలవర్చుకోండి అని ఆదేశిస్తు వచ్చాడు. నిష్టాపరతను అలవర్చుకుంటూ పరస్పరం బంధాన్ని నిలబెట్టుకొనుటకు ప్రయత్నించాలి. వరుని కుటుంబీకులకు మరియు వదువు కుటుంబీకులకు ఇరువురికి ఈ విషయంలో బాధ్యత ఉన్నది. అదే విధముగా వదువుకు మరియు వరుడికి కూడ బాధ్యత గలదు. వారు కేవలం తమ బంధాన్ని నిలబెట్టుకోవడమే గాకుండా ఇరువురి రక్త సంబంధీకుల అనుబంధాన్ని కాపాడుకోవాలి. వారిని గౌరవించు కోవాలి, వారికి మర్యాదను ఇవ్వాలి. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా ఆదేశిస్తున్నాడు: బంధాలను నిలబెట్టుకోవడానికి ఎల్లప్పుడు నిజాయితితో నడుచుకోవాలి. కావున వివాహ సమయంలో గాని, పెళ్ళిచూపుల సమయంలో గాని, సంబంధాలు కుదుర్చుతున్నప్పుడు గాని కొన్ని కుటుంబాలు ఒకరినొకరి గురించి తెలుసుకుంటారు. మంరి కొందరికి అంతగా పరిచయాలు ఉండవు. కావున నిజాయితితో ఉన్న పరిస్థితులను, అర్హతలను వివరించుకోవాలి. తద్వారా వదువుకు వరుడిపై, వరుడికి వదువుపై అదే విధముగా రెండు కుటుంబాలకు ఎలాంటి ఫిర్యాదులు గానని, అభ్యంతరములు గాని ఉండకూడదు. ఎందుకనగా కొన్ని సందర్భాలలో సంబంధాలు కుదుర్చునప్పుడు తప్పుడు సమాచారమును తెలియజేస్తుంటారు. ఆ తరువాత ఏదేని విషయంలో ఏమైన తేడాలు వచ్చినచో అప్పుడు పరస్పరం వారు ఫలాన విషయంలో అబద్ధం ఆడినారు, వారు ఫలాన విషయంలో అబద్ధం ఆడినారు అని ఆరోపణలు చేసుకుంటూ ఉంటారు.

అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు: ఒకవేళ మంచి పద్దతిలో బంధాన్ని నిలబెట్టుటకు, బంధుత్వాన్ని కాపాడుకోదలచినచో, మంచి వారసులను అందించాలనుకున్నచో ఈ ప్రపంచ విధానాన్ని చూడకుము. కేవలం అల్లాహ్ ప్రీతికి అనుగుణముగా నడుచుకొనుము. అల్లాహ్ తాలాకు నిజం చాలా ఇష్టం. అబద్దం అడుటను అల్లాహ్ తాలా అన్యారాధనకు సమానం అని తెల్పినాడు. అదే విధముగా దేవుని దాసుల హక్కులను చెల్లించు విషయంను చూసుకున్నచో దాసుల పునాది ముందుగా మీ రక్త సంబంధీకుల నుండి ప్రారంభమవుతుంది. రక్త సంబంధీకుల నుండి ప్రారంభమవుతుంది. అందుకే కేవలం మీ రక్త సంబంధీకులకే మంచి చేయుటకు ప్రయత్నించకుండా, మీ అత్తవారింటి వారికి కూడ మంచి చేయుటకు ప్రయత్నించుము. ఇలాంటి దృక్పథం ఉన్నప్పుడు ప్రేమానురాగాలతో నిండిన వాతవరణం నెలకొంటుంది. సోధరభావం కూడ పెరిగిపోతుంది. ఈ ప్రేమానురాగాలను ఆధారము చేసుకొని, నిష్టాపరతను అనుసరిస్తూ జీవనం కొనసాగించినచో బంధాలు స్థిరపడిపోతాయి. పైగా అల్లాహ్ తాలా అనుగ్రహాలకు కూడ వారసులవుతారు. నేడు ఒక్కటి అవుతున్న ఈ జంటకు కూడ అల్లాహ్ తాలా పై విధానాలను అనుసరించు భాగ్యమును కల్పించుగాకా!, వారికి మంచి సంతానాన్ని అనుగ్రహించుగాకా!, ఈ వదాల తరువాత నేను వివాహ ప్రకటన చేయుచున్నాను.

వివాహ ప్రకటన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇరుపక్షల వారితో అంగీకరాలు జరిపించిన తరువాత ఇలా అన్నారు: ఈ సంబంధం అన్ని విధాల శుభప్రదమవడం కోసం దుఆలు చేయండి అని దుఆ చేయించారు.

### ❖ ఆమీన్ కార్యక్రమము:- ❖

దుఆ తరువాత హుజూర్ అన్వర్ తమ నివాసానికి వెళ్ళిపోతున్నారు. నివాసానికి వెళ్ళుచున్న తరుణంలో దారిలో ఒక బాలుడి తండ్రి హుజూర్ అన్వర్‌తో ఇలా విన్నవించుకున్నాడు: ఈ రోజు సాయంత్రం ఆమీన్ కార్యక్రమము ఉన్నది, కాని మరో రెండు మూడు గంటలకే మా విమానం ప్రయాణానికి సిద్ధముగా ఉన్నది. కావున మేము వెళ్ళిపోతున్నాము, మా అబ్బాయి కార్యక్రమములో పాల్గొనలేక పోవుచున్నాడు. అందుకు హుజూర్ అన్వర్ ప్రేమాభిమానంతో మీ బాలుడిని ఇప్పుడే తీసుకరండి అని ఆదేశించారు. ఆపై హుజూర్ తమ నివాసానికి చేరుకొని, ఆ బాలుడి కోసం ఎదురు చూడసాగారు. ఆ బాలుడు వచ్చాడని తెలియగానే హుజూర్ అన్వర్ బయటికి విచ్చేసి, ఇంటి గుమ్మం వద్దనే ఆ బాలుడితో ఒక ఖుర్ఆన్ సూక్తిని చదివించి ఆ తరువాత దుఆ చేయించారు. ఈ బాలుడి ఎంతటి అదృష్టవంతుడో చూడండి. అతని అదృష్టం అతనికి అతని ప్రియమైన ఖలీఫా ప్రేమాభిమానాలను అనుగ్రహించినది.

### కాలేజ్ మరియు యునివర్సిటీస్ విద్యార్థులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా సమావేశం:-

కార్యక్రమము ప్రకారం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ సాయంత్రం 6 గంటల ప్రాంతానికి మస్జిద్ బైతుల్ హుదాకు చేరుకున్నారు. ఆ తరువాత కాలేజ్, యునివర్సిటి విద్యార్థులతో హుజూర్ అన్వర్ సమావేశం ప్రారంభమైనది.

కార్యక్రమము ఖుర్ఆన్ కరీం పఠనంతో ప్రారంభించగా, ముబారక్ అహ్మద్ ఇబ్న్ అబ్దుల్లాహ్ ఖుర్ఆన్ పారాయణం చేశారు. ఆయా సూక్తుల ఆంగ్ల అనువాదంను ఫాయిఖ్ జాన్ ఖాన్ గారు చదివి వినిపించారు.

ఆ తరువాత గౌ॥ సర్ఫరాజ్ రహీం గారు (నేష్నల్ సేక్రటరి తాలీమ్) ఒక పరిచయ నివేదికను చదివి వినిపించారు. ఆ నివేధికలో ఈ క్రింది అంశాలను తెలిపారు. ప్రైమరిస్కూల్‌లో మొత్తం 404 మంది బాలబాలికలు విద్యనభ్యసించుచుండగా, వారిలో బాలురు 203 కాగా, బాలికలు 201 మంది ఉన్నారు.

సెకండరి స్కూల్‌లో విద్యనభ్యసించుచున్న విద్యార్థిని విద్యార్థుల సంఖ్య 332 మంది కాగా, వారిలో బాలుర సంఖ్య 58, యువకుల సంఖ్య 99, బాలికల సంఖ్య 62, పెద్ద వయస్కుల సంఖ్య 23, యువతుల సంఖ్య 90. (పెద్ద వయస్కుల వారు, యువతులు వివిధ భాషలు నేర్చుకోవడంలో మరియు డిప్లమా కోర్సులలో చేరి ఆయా కోర్సులలో విద్యను అభ్యసించుచున్నారు. కాని అసలైన విద్యార్థుల సంఖ్య 162 మంది కాగా, వారిలో బాలురు 96, బాలికలు 66 మంది ఉన్నారు.

బి.ఏ మరియు ప్రత్యేక కోర్సులలో చేరినవారి విద్యార్థిని విద్యార్థుల వివరాలు ఈ విధముగా ఉన్నాయి. 106 మంది యువకులు కాగా, 113 మంది యువతులు ఉన్నారు. అదే విధముగా ఎం.ఏ కోర్సులను అభ్యసించువారిని చేసినచో 51 మంది యువకులు, 26 మంది యువతులు ఉన్నారు. అలా ఎం.ఏ కోర్సులకు చెందిన మొత్తం విద్యార్థులు 77 మంది అని చెప్పవచ్చును.

ప్రస్తుతం 6గురు యువకులు, 9 మంది యువతులు వివిధ ఆంశాలపై పి. ఎచ్.డి చేస్తున్నారు. అదే విధముగా ఆస్ట్రేలియాలోని వివిధ స్కూల్స్ మరియు కాలేజ్‌లు, యునివర్సిటీలలో విద్యనభ్యసించుచున్న విద్యార్థిని విద్యార్థుల సంఖ్య మొత్తం1209 మంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినిస్రిహిల్ అజీజ్ గారు సేక్రటరితో మీ 4000వేల జనాబాలో 32% విద్యార్థులే ఉన్నారు కదా! అని అన్నారు.

అందుకు నేష్నల్ సెక్రటరి గారు మరల ఇలా తెలిపారు: ప్రస్తుతం ఇక్కడ 55 మంది విద్యార్థులు కూర్చున్నారు. వీరిలో 39 మంది బి.ఏ కోర్సులు చేస్తున్నవారు ఉండగా, మిగిలిన 14 మంది ఎం.ఏ కోర్సులు చేస్తున్నారు. మరో ఇద్దరు పి.ఎచ్.డి కోర్సులు చేస్తున్నారు. అందుకు హుజూర్ అన్వర్ గారు అల్లాహ్ తాలా అందరికి విజయాన్ని చేకూర్చుగాకా! అని దుఆ చేశారు.

**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171).

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

పరిచయ నివేధిక తరువాత కార్యక్రమము ప్రకారం తారీఖ్ చౌహాన్ గారు "మనోవైకల్యానికి పరిసరాలు మరియు వారసత్వ ప్రభావాలు'' అనే అంశంపై తమ పరిశోధనలను వివరించారు.

చౌహాన్ గారు ఇలా తెలిపారు: మనోవైకల్యం అనేది ప్రపంచ జనాబా మొత్తంలో 1% జనాబాలో ఉండునట్టి వ్యాధి. ఈ వ్యాధి ఉన్నవారికి ఇతరులకు వినిపించని శబ్దాలు వినిపిస్తుంటాయి, ఇతరులకు కనబడని దృశ్యాలు కనిపిస్తుంటాయి. పైగా ఈ వ్యాధి జ్ఞాపకశక్తి మీద కూడ చాలా ప్రభావాన్ని చూపుతుంది. సాధారణముగా ఈ వ్యాధి యవ్వనపు దశలో నుండి ప్రారంభమవుతుంది. ఇందుకు సరైన కారణాలు ఏమిటి? అనేవి ఇంకా తెలియలేదు, పైగా ఈ వ్యాధికి ఒక ఖచ్చితమైన మందులు కూడ లేవు.

చౌహాన్ గారు మరల ఇలా తెలిపారు: ఇప్పుడు మేము చేస్తున్న పరిశోధనలలో కొన్ని విషయాలు వెలుగు చూస్తున్నాయి. అనగా పరిసర ప్రభావాలు అనగా బాల్యంలో తలకు దెబ్బలు తగలడం వలన మరియు ఒత్తిడి వలన మరియు తప్పుడు మందులు అధికముగా వాడడం వలన మరియు నాడి వ్యవస్థ సరిగా పనిచేయక పోవడం వలన కూడ ఈ వ్యాధికి కారణాలు కావచ్చును. ఈ పరిశోధనను ఇంకా ముందుకు కొనసాగించినచో మానవ జీన్స్‌ను అదుపు చేస్తూ ఈ మనోవైకల్యాన్ని నిరోధించే మందులను కూడ కనుగొనవచ్చును.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ పరిశోధనలను గూర్చి మరింత సమాచారాన్ని సేకరించండి అని తెలిపారు.

ఆ తరువాత డాక్టర్ అబ్రార్ అహ్మద్ గారు "శ్వాసకోశ వ్యాధుల నివారణ మరియు ముఖపు మాస్క్‌ల పాత్ర'' అనే అంశంపై తమ పరిశోధనలను వివరించారు:

డాక్టర్ అబ్రార్ గారు మరల ఇలా అన్నారు: శ్వాసకు సంబంధించిన వ్యాధుల నుండి రక్షించుకోవడం ఎలాంటి విధానాలను అనుసరించాలో తెలుసుకోవాలి. మరల ఇలా అన్నారు: చాతికి సంబంధించిన వ్యాధులతోనే ప్రపంచంలో 3% శాతం మరణాలు సంభవిస్తున్నాయి. పేద దేశాలలో అధిక మరణాలకు కూడ ఈ వ్యాధులే కారణం. ఈ వ్యాధులలో సాధారణముగా వచ్చే దగ్గు, జలుబు వంటి జబ్బులు కూడ ఉన్నాయి. ప్రపంచంలో అధిక శాతం ప్రభావితం చేయునట్టి జలుబు, దగ్గులు స్పైనిస్ ఫ్లూ మరియు టీ.బి (క్షయ). అనేక వాక్సినులు మరియు మందుల ద్వారా ఈ వ్యాధులను తగ్గించుకోవచ్చును. కాని ఉదా॥ చేతులు కడుక్కొవడం, మూతికి మాస్కులు పెట్టుకోవడం, చేతికి గ్లౌజ్‌లు తొడుక్కొవడం, ప్రత్యేకించిన కళ్ళజోడులను పెట్టుకోవడం, వ్యాధిగ్రస్తులను సాధారణ ప్రజల నుండి వేరుగా ఉంచడం వంటివి ఆయా వ్యాధుల నుండి రక్షించుకోవడానికి కవచాలుగా పనిచేస్తాయి.

మరల వారు ఇలా అన్నారు: ప్రస్తుతం చేస్తున్న పరిశోధనల వలన మన ముందుకు వచ్చిన ఒక గట్టి ఆధారము ఏమిటనగా, పేద దేశాలలో ముఖానికి తగిలించుకునే వివిధ మాస్క్‌ల వలన కూడ ఈ వ్యాధుల నుండి రక్షణ కల్పించుకోవచ్చును. అప్పుడు హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: జలుబు ప్రారంభం కాగానే ఆకోనైట్ హెూమియో మందును 1000 పొటెన్సీలో ఒక్కసారి తీసుకున్నచో సగం వరకు ఉపశమనం లభిస్తుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: అధికముగా గుమి కూడి ఉండడం కూడ జలుబు, దగ్గుకు కారణమవుతుంది. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: మీ పరిశోధనల ద్వారా ఎలాంటి ముఖపు మాస్క్‌లు మంచివి? మరియు ఎక్కువ ప్రయోజనాన్ని చేకూర్చుతాయి ? మాస్క్‌లు తయారు చేయువారు ఎక్కువ డబ్బు ఎలా సాధించగలరు? అనే విషయాలే తెలుస్తున్నాయి.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ఏ విధముగానైతే ఇతర అనేక ప్రాంతాల నుండి మీరు సమాచారాన్ని ప్రోగు చేశారో అదే విధముగా ఫజ్లే ఉమర్ రబ్వా ఆసుపత్రి నుండి కూడ సమాచారాన్ని సేకరించండి. ఫజ్లే ఉమర్ ఆసుపత్రి రబ్వా కూడ ఇప్పుడు స్టూడెంట్ ట్రేనింగ్ రబ్వా ఆసుపత్రిలో భాగస్వామి అయినది.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: నేను ఘానాలో పని చేశాను. మొదటి 1 సంవత్సరం వరకు నేను కోనైన్‌ను తినలేదు. ఎలాంటి మలేరియా గాని, మరేలాంటి వ్యాధులు గాని రాలేదు. కాని నా శ్రీమతి వచ్చి రాగానే కొన్ని మందులను వాడారు. వారితో నేను కూడ వాడినాను. అప్పుడు మలేరియా జ్వరం వచ్చినది. మందులు వాడనన్ని రోజులు ఎలాంటి జ్వరం రాలేదు.

మరల అబ్రార్ గారు ఇలా తెలిపారు: ముఖపు మాస్క్‌లను అనేక రూపాలలో తయారు చేస్తున్నారు. వీటిని డాక్టర్స్ మరియు పారామెడికల్ స్టాఫ్ కూడ వినియోగిస్తుంటారు. వ్యాధిగ్రస్తులు మరియు ఇతరులు కూడ వీటిని వినియోగించవచ్చును.

హుజూర్ అన్వర్‌తో విద్యార్థుల ఈ సమావేశం రాత్రి 7 గంటల వరకు కొనసాగింది. వారి తరువాత కాలేజ్ మరియు యునివర్సిటీలలో చదువుచున్న విద్యార్థునిలతో హుజూర్ అన్వర్ సమావేశాన్ని ప్రారంభించారు.

**కాలేజ్ మరియు యునివర్సిటీలలో చదువుచున్న విద్యార్థునిలతో హుజూర్ అన్వర్ సమావేశం:-**

సమావేశం ఖుర్‌ఆన్ మజీద్ పఠనంతో ప్రారంభమైనది. ఫర్ఖాన్ గారు ఖుర్‌ఆన్ పఠనంను చేసి ఉర్దూ అనువాదమును చదివి వినిపించారు.

ఆ తరువాత పి.ఎచ్‌డి చేస్తున్న ఇద్దరు విద్యార్థునిలు తమ తమ పరిశోధనలను వివరించారు.

ఆయిషా అబ్దుల్ మజీద్ గారు "దక్షణ ఆస్ట్రేలియాలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల గణిత సాధనను ప్రభావితం చేసే అంశాలు'' అనే శీర్షికపై చేసిన పరిశోధనలను వివరించారు. ఆ క్రమంలో ఈ విధముగా తెలిపారు. ఆస్ట్రేలియాలో దక్షణ ఆస్ట్రేలియా ప్రభుత్వం జాతీయ అంచనా కార్యక్రమము పేరుతో ఆస్ట్రేలియా విద్యార్థుల సర్వే జరిపించారు. దానిని అనుసరించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఉండవలసిన అనుబంధము మరియు దాని ఫలితాల అంచనాలను పరిగణలలోకి తీసుకున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలను మూడు భాగాలలో విభజించారు.

1- కాథలిక్ పాఠశాలలు.

2- ప్రభుత్వ పాఠశాలలు.

3- ప్రైవేట్ పాఠశాలలు.

ఈ సర్వే ఫలితాలను చూసినట్టైయితే కాథలిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల అనుబంధము వలన చాల ఉత్తమ ఫలితాలు కనిపించ సాగాయి. కేవలం ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల అనుబంధమే కాకుండా తల్లిదండ్రులు కూడ గణితంలో కృషి చేయడం, విద్యార్థులలో పోటీతత్వంను కల్పించడం, అనుభవం, నైపుణ్యం గల ఉపాధ్యాయుల నియామకం, ప్రతిరోజు ప్రాక్టిస్ చేయించడం వంటివన్ని చాల ఉత్తమ ఫలితాలు రావడానికి దోహదపడ్డాయి.

ఆ తరువాత బుష్రా నసీం గారు "పర్యావరణం – నీటి వనరుల సమగ్ర అభివృద్ధి'' అనే శీర్షికపై తమ పరిశోధనలను వినిపించారు. "పర్యావరణం – నీటి వనరులు'' సామాన్య శాస్త్రములో ఒక క్రొత్త భాగం.

ఈ క్రమంలో బుష్రా గారు ఈ విధముగా తెలిపారు: పెరుగుతున్న జనాబా దృష్ట్యా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడం నేడు చాలా ముఖ్యం.

"పర్యావరణం – నీటి వనరులు'' సామాన్య శాస్త్రములో ఒక క్రొత్త భాగం. ఈ విభాగం వారు పరిసరాల అవసరాలను దృష్టియందుంచుకొని నీటి వనరులను అంచనాలు వేస్తుంటారు. ఎందుకనగా పరిసర ప్రాంతాలలో ఉన్నటు వంటి మొక్కలకు మరియు నీటి వనరులకు విడదీయలేని అనుబంధం ఉన్నది. ఒక ప్రాంతంలో మొక్కలు ఉండడం, మొక్కలు లేకపోవడం అనే అంశాలు పరిసరాల పరివర్తనానికి కారణంగా నిలుస్తాయి. అందుకే అకౌంటింగ్ వ్యవస్థ వారి ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రతలు తీసుకోవడం కోసం ఈ పరిశోధనలు కీలంగా మారుతాయి. తద్వారా

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను'' (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

నీటి వనరుల ఉపయోగం కోసం ఒక మంచి వ్యవస్థను రూపొందించుకోవచ్చును. ప్రయోజనాత్మకమైన ముందు జాగ్రతలు కూడ తీసుకోవచ్చును. ఆస్ట్రేలియా ఖండం పాక్షిక వర్షాపాత ప్రాంతం. అందుకే ఈ పరిశోధనలు ఈ దేశానికి చాలా ప్రాధాన్యతను కల్గియున్నాయి.

విద్యార్థునిలతో హుజూర్ అన్వర్ గారి ఈ సమావేశం రాత్రి 8గం॥లకు ముగిసింది.

### ❖ ఆమీన్ కార్యక్రమము:- ❖

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ క్రింది భాగంలోకి వచ్చారు. అచట ప్రణాళిక మేరకు ఆమీన్ కార్యక్రమమును ప్రారంభించారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ క్రింద పేర్కొనబడిన 28 బాలబాలికలతో ఒక్కొక్క ఖుర్ఆన్ సూక్తుని చదువించి ఆపై చివరిలో దుఆ చేయించారు.

1) పుర్ఖాన్ అహ్మద్ రానా.
2) హన్నాన్ అహ్మద్ రానా.
3) ఖ్విన్యాన్ మహ్మూద్.
4) యాసిర్ మహ్మూద్.
5) కాఖాన్ అహ్మద్.
6) హంజా వసీమ్.
7) ఏజాజ్ అహ్మద్ గొందల్.
8) కామ్రాన్ అఖ్తర్.
9) మంజూర్ అహ్మద్.
10) ముబ్రాజ్ అహ్మద్ ఖోస్.
11) తల్హా నుఅమాన్ గొందల్.
12) ఉమైర్ నవీద్ అహ్మద్.
13) జీషాన్ బాబర్.
14) సర్ఫరాజ్ అహ్మద్.
15) అయిమాన్ నూర్.
16) యస్రా మహ్మూద్.
17) మష్అల్ అహ్మద్.
18) అజ్కా రాఫూ నిజాం.
19) ఆరుషా గొందల్.
20) జాజిబ హఫీజ్ షేక్.
21) మారోజ్ చౌద్రీ.
22) ముస్కాన్ అహ్మద్.
23) నోహా హసన్.
24) ఓష్నా మిర్జా.
25) ఖుర్రతుల్ అయిన్.
26) రాహిలా అహ్మద్ ఖమర్.
27) సుఫియా గొందల్.
28) ఆలియా తన్వీర్.

ఆమీన్ కార్యక్రమము ముగిసిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 8:20 లకు మఘ్రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదివించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

### ❖ అక్టోబర్ 8 వ తేదీ, మంగళవారం 2013:-❖

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఉదయం 5:20 నిమిషాలకు మస్జిద్ బైతుల్ హుదాకు విచ్చేసి ఫజర్ నమాజ్ చదువించారు. నమాజ్ చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు లండన్ నుండి వచ్చిన ఉత్తరాలను, ఫ్యాక్స్‌లను, లేఖలను అదే విధముగా ప్రపంచంలో ఉన్నటు వంటి ఇతర దేశాల అహ్మదీయులు పంపిన ఫ్యాక్స్‌లను పరిశీలించి అందుకు తగిన సూచనలు ఇచ్చారు.

కార్యక్రమము ప్రకారం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 11:00లకు కార్యాలయానికి వచ్చారు. ఎడిష్నల్ వకీలు త్తబ్షీర్ గారు మరియు ఎడిష్నల్ వకీలుల్ మాల్ గారు తమ తమ నిర్ణయిత సమయాల ప్రకారం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని కలుసుకొని కార్యాలయపు లేఖలను గూర్చి వివరించి, అందుకు తగిన మార్గదర్శకాలను తీసుకున్నారు.

### ❖ జమాఅత్ సభ్యుల కుటుంబాలతో ములాఖాత్ ❖

కార్యాలయ విధుల తరువాత ఫ్యామిలీ ములాఖాత్‌ల పరంపర ప్రారంభమైనది. ఈ రోజు ఉదయపు వేళలో 49 కుటుంబాలకు చెందిన 210 మంది సభ్యులు తమ ప్రియమైన ఖలీఫాను కలుసుకునే భాగ్యమును పొందారు.

సిడ్నిలోని మర్సడన్ పార్క్ జమాఅత్‌కు చెందిన కుటుంబసభ్యులే గాకుండా ఫిజి జమాఅత్ నుండి వచ్చినటు వంటి 13 కుటుంబాలకు చెందిన 36 మంది జమాఅత్‌సభ్యులు కూడ తమ ప్రియమైన ఖలీఫాను కలుసుకునే భాగ్యమును పొందారు. వీరే గాకుండా వనుట్యూ దీవికి చెందిన సదర్ జమాఅత్ రెహాన్ వోలెగ్ గారు కూడ తమ కుటుంబ సభ్యులతో మొదటి సారిగా తమ ప్రియతమ ఖలీఫాను కలుసుకొను భాగ్యమును పొందారు.

అదే విధముగా ఫిజి దేశం నుండి జమాఅత్ సభ్యుల కుటుంబాలు సుమారు 5 గంటలు విమానంలో ప్రయాణం చేసి తమ ప్రియతమ ఖలీఫాను కలుసుకోవడం కోసం సిడ్ని (ఆస్ట్రేలియా) చేరుకున్నారు. అదే విధముగా వన్యూటు నుండి వచ్చిన కుటుంబాలు కూడ సుమారు అంతే దూరాన్ని ప్రయాణం చేసి సిడ్నికి చేరుకున్నారు. ములాఖాత్‌ల ఈ పరంపర 1:45 ల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుల్ హుదాకు విచ్చేసి జొహర్ మరియు అసర్ నమాజ్‌లను కలిపి చదివించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

మరల కార్యక్రమము ప్రకారం సాయంత్రం 6 గంటలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కార్యాలయానికి విచ్చేసారు. ఆ తరువాత కుటుంబసభ్యులు మరియు వ్యక్తిగత ములాఖాత్‌ల పరంపరను ప్రారంభించారు.

ఈ సాయంత్రం వేళ ములాఖాత్‌లలో సిడ్నిలోని మర్సడన్ పార్క్ జమాఅత్‌కు చెందిన 49 కుటుంబాలకు చెందిన 200ల మంది హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌ను కలుసుకొను భాగ్యమును పొందారు. ఆ సభ్యులందరు తమ ప్రియతమ ఖలీఫాతో ఫోటో కూడ తీసుకొను భాగ్యమును పొందారు. విద్యార్థిని, విద్యార్థులు హుజూర్ అన్వర్ నుండి పెన్నులను బహుమానంగా పొందారు. చిన్న పిల్లలు ప్రేమపూర్వకముగా చాక్లెట్స్‌ను బహుమానంగా పొందారు. ఈ ములాఖాత్‌ల పరంపర రాత్రి 8 గంటల 25 నిమిషాల వరకు కొనసాగింది.

### ❖ ఆమీన్ కార్యక్రమము ❖

ములాఖాత్‌ల పరంపర తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మస్జిద్ బైతుల్ హుదాకు విచ్చేసారు. ఆ తరువాత ఆమీన్ కార్యక్రమమును ప్రారంభించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 24 మంది బాలబాలికలతో ఒక్కొక్క ఖుర్ఆన్ సూక్తిని చదివించి విన్నారు, ఆపై దుఆ చేయించారు.

ఈ క్రింద పేర్కొనబడిన అదృష్టవంతులైె బాలబాలికలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

బాలురుల పేర్లు:-
తమ్‌జీల్ సాలిహ్,
హష్షామ్ అహ్మద్ గొందల్,
ముహమ్మద్ ఫైజాన్,
ఫహద్ అహ్మద్,
మోనిస్ అహ్మద్ సేఠీ,
ఫైజుల్ హఖ్ షాహీన్,
మబ్రూర్ అహ్మద్ బాజ్వా,
అఫ్నాన్ యూసూఫ్,
జరియాబ్ అహ్మద్.

బాలికల పేర్లు:-
ఆయిషా మజ్‌హర్,
బాస్మా గుల్షామ్ గొందల్,
హఫ్సా అహ్మద్,
బుష్రా ఖమర్,
నిదాహుల్ హఖ్ షాహీన్,
ఆయిదా జఫర్,
ఉమైజా మన్సూర్,
యమ్నా మన్సూర్,
సాయిరా సమన్,
నూరుల్ అయిన్ ఖాన్,
జాజిబా మహ్మూద్,
నుఉమాన అస్మా కరీం,
జేబా నూర్ ఖాన్,
హాలా నూరైన్.

ఆమీన్ కార్యక్రమము ముగిసిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మఘ్రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదివించారు. నమాజ్‌లను చదివించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తమ నివాసానికి వెళ్ళిపోయారు.

(రాబోవు సంచికలో చదవగలరు).

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian **బదర్** తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 10, JUN 2021 Issue No. 23.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

### అక్టోబర్ 7, సోమవారం 2013:-

ప్రశ్నోత్తరాల సమావేశం (మిగితా భాగం)

✿ మరొక వాఖ్ఫే నౌ ఈ విధముగా ప్రశ్నించినది. హుజూర్ : రాజకుమారులైన హజ్రత్ అబ్దుల్ లతీఫ్ అమరులు గారు అమరులైన సందర్భములో "ఓ కాబుల్ భూ భాగమా! నీపై తీవ్ర దోహానికి చెందిన ఆరోపణలు మోపబడినందుకు నీవు సాక్షముగా నిలబడుము. ఓ దురదృష్ట భూభాగమా నీవు చాలా దౌర్జన్యానికి గురి అవుతావు" అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్నారు కదా, అలాంటప్పుడు నేడు పాకిస్తాన్‌లో కూడ అహ్మదీయులు అధిక సంఖ్యలో అమరులవుతున్నారు. వారిపై దైర్జన్యం చేస్తున్నారు. కావున పాకిస్తాన్‌కూడ ఆ కేటగిరిలోకే వస్తుందా?.

ఈ ప్రశ్నకు హుజూర్ అన్వర్ ఈ విధముగా సమాధానమును ఇచ్చారు: ముందుగానేను నిన్ను మెచ్చుకుంటున్నాను. ఎందుకనగా 12 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పటికి నీవు చాలా తెలివిగా కోట్ చేస్తున్నావు. మాఅషా అల్లాహ్. ఇక నీ ప్రశ్న విషయానికి వచ్చినచో ఈ ఘటన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలంలో చోటు చేసుకున్నది. దేవుని దృష్టిలో తిరస్కరించబడిన భూభాగ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉన్నదో చూడండి. ఆ భూభాగంలో శాంతి బధ్రతలే లేవు. అశాంతి నెలకొని ఉన్నది. ఆ ప్రాంతం ఎన్నడు కూడ ప్రశాంతముగా లేదు. పాకిస్తాన్ పరిస్థితి కూడ నేడు ఇలాగే ఉన్నది. ఒకవేళ అక్కడ అహ్మదీయులు అమరులవుచున్నచో ప్రతి రెండు మూడు వారాలకు ఒకరు అమరులవుతూనే ఉన్నారు. బహుశా మే 28 తేదినా ఎక్కువ సంఖ్యలో అమరులైనారు. కాని ఇంతకన్న ఎక్కువ సంఖ్యలో వారు ప్రతి రోజు ఒకరు మరొకరిని హత్య చేసుకొంటూనే ఉన్నారు. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైపోయింది. పాకిస్తాన్‌లో సమర్థవంతమైన ప్రభుత్వమే లేదు. ప్రపంచంలో ఉగ్రవాధులుగా పేరు పోయిన దేశంగా మిగిలిపోయింది. ఇది కూడ తిరస్కరించబడిన భూభాగపు శిక్ష. అక్కడ దేవుని ప్రవక్త వ్యాఖ్యము. వారికి అల్లాహ్ తాలా తెల్పినాడు. అందుకే వారు (అ) తెలిపారు. కాని ఆచరణాత్మకముగా చూసినచో పాకిస్తాన్‌లో కూడ నేడు ఇదే జరుగుతున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారు అనుసరించిన విధానానికి వారు ఈ ప్రపంచములోనే శిక్షను అనుభవిస్తున్నారు. అవమానించబడుచున్నారు.

✿ మరొక బాలిక ఖలీఫా ఏ విధముగా ఎన్నుకోబడుతారు? అని ప్రశ్నించినది. అందుకు హుజూర్ అన్వర్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు: ఖలీఫాను ఎన్నుకోవడానికి జమాఅత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కొంతమంది అధికారిక సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక ఎన్నికల సంఘం ఉంటుంది. ఆ సంఘం ఖలీఫాను ఎన్నుకొంటుంది. ఆ ఎన్నికల సంఘంలో వివిధ దేశాలకు చెందిన జాతీయ స్థాయి అమీర్‌లు, మురభ్భీల కొంత శాతం, అదే విధముగా రబ్వాకు చెందిన కేంద్రీయ కార్యాలయాలకు చెందిన అత్యున్నత స్థాయిగల అధికారులు అనగా తహ్‌రీకే జదీద్ మరియు అంజుమన్‌లకు చెందిన ప్రధానాధికారులు సభ్యులుగా కొనసాగుతారు. ఇంతకు ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల కుమారులు సభ్యులుగా కొనసాగేవారు. కాని నేడు అలాంటి వారు ఎవరు లేరు. ఈ ఎన్నికల సంఘం ఖలీఫాను ఎన్నుకొంటుంది. కొంత మంది పేర్లను ముందుగా ప్రకటిస్తారు. ఈ కార్యక్రమము అంతయు తలుపులు మూసివేసి నిర్వహించడం జరుగుతుంది. సాధారణముగా ప్రశ్నను జర్నలిస్ట్‌లు అడుగుతుంటారు, కావున నేను వారికి ఈ విధముగా సమాధానం ఇస్తుంటాను. అదేమనగా ఏ విధముగానైతే పోప్‌ను ఎన్నుకుంటారో అదే విధముగా ఖలీఫాను కూడ ఎన్నుకుంటారు. కాని ఇందులో పొగను ఉపయోగించరు. ఆ తరువాత ఎవరికైతే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే ఈ ఎన్నికల సంఘం తరుపున ఖలీఫాగా ప్రకటించబడుతారు. ఎన్నికలో పాల్గొన్న సభ్యుల పేర్లను గాని లేదా ఎలక్షన్ కమిటి సభ్యులలో ఒకరిని మాత్రమే ఎన్నుకోవాలనే నిబంధన ఏమియు లేదు. ఇతర ప్రాంతాలలో ఉన్నవారిని కూడ ఖలీఫాగా ఎన్నుకోవచ్చును. ఎన్నుకున్న తరువాత వారిని అందరి ముందుకు తీసుక రావచ్చును. నా పేరును ఖలీఫా కోసం ప్రస్తావించిన విషయం గాని, నేను ఖలీఫాగా ఎన్నుకోబడిన విషయం గాని కమిటి ప్రకటించేంత వరకు నాకు కూడ తెలియదు.

✿ మరొక బాలిక ఈ విధముగా ప్రశ్నించినది: మనం అహ్మదీయేతరులకు ప్రచారం చేస్తున్న సందర్భంలో, వారికి ఖుర్ఆన్ కరీం అనువాదంను ఆధారముగా చూపినప్పుడు వారిలో కొందరు మీ ఖుర్ఆన్ కరీం అనువాదం వేరుగా ఉంటుంది. మీకు అనుకూలముగా మీరు అనువాదం చేసుకున్నారు అని సమాధానం ఇస్తుంటారు. అలాంటి సందర్భాలలో ఏమి చేయాలి?.

ఈ ప్రశ్నకు హుజూర్ అన్వర్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు: సాధారణముగా వారికి రెండు మూడు సూక్తుల అనువాదంలో ఉన్న భిన్నాభిప్రాయాల వలన వారికి ఆ అనువాదం తప్పుగా అనిపిస్తుంది. ఒకటి మసీహ్ మృతికి చెందిన సూక్తి. వారు ఆ సూక్తికి మరణించలేదు, ప్రాణాలతోనే పైకి తీసుకోబడినాడు అని అనువాదం చేస్తుంటారు, కాని మనం మాత్రం (మసీహ్) మృతి చెందాడని అనువాదం చేస్తుంటాము. ఈ రెండు మూడు సూక్తుల అనువాదం తప్ప మిగిలిన ఖుర్ఆన్ అనువాదం మొత్తం ఒకే రకముగా ఉంటుంది.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కంటే పూర్వపు మహాత్ములు, ఖుర్ఆన్ విశ్లేషకులు కూడ ఆయా సూక్తుల అనువాదంను మనం చేసినట్లుగానే చేశారు. మన లిటరేచర్‌లో వారి ఆధారాలు ఉన్నాయి. వారి ఆధారాలను మనం చూపిస్తున్నాము.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఏయే సూక్తుల అనువాదంను వారు విభేదిస్తారో ఆయా సూక్తులను విశ్లేషిస్తున్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆయా మహాత్ముల ఆధారాలను తమ విశ్లేషణలో పొందుపర్చడం జరిగింది. కావున మనం అక్కడ వాటిని చూడవచ్చును. లేదా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి తఫ్సీరే కబీర్‌లో చదవవచ్చును. అక్కడ కూడ ఈ ఆధారాలు పొందుపర్చబడ్డాయి.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఇవియే గాకుండా ఒక చిన్నపాటి పుస్తకం దొరుకుతుంది. అందులో మసీహ్ మరణం మరియు మసీహ్ జీవనంను గూర్చి మరియు మసీహ్ రెండవ రాకడను గూర్చి ఆధారాలతో సహా ప్రచురించడం జరిగింది. ఈ పుస్తకమే గాకుండా చిన్న చిన్న లిటరెచర్‌లు కూడ ఉన్నాయి. వాటిని వఖ్ఫేనౌ సెక్రటరి లేదా లజ్నా వారు తెప్పించుకోవాలి. యు.కేలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ పుస్తకాలను, లిటరెచర్‌లను ఆంగ్లంలో అనువాదించి ప్రచురిస్తున్నారు కూడ. కావున ఇక్కడి వారు కూడ తెప్పించుకొని ప్రింటింగ్ చేయించుకోవచ్చును. ఫలితముగా మీ వద్ద అందుకు సంబంధించిన ఆధారాలు ఉంటాయి.

✿ మరొక బాలిక ఈ విధముగా ప్రశ్నించినది: పిల్లల క్రమశిక్షణ అంశంపై చాలా ముఖ్యమైన సూచనలను తెలుపగలరా?. అందుకు హుజూర్ అన్వర్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు. మీ నడవడిక ఎలా ఉండాలనగా, పిల్లలు మిమ్ములను చూసి నేర్చుకోవాలి. మీలో నమాజ్ క్రమం తప్పకుండా చదువే అలవాటు ఉండాలి. క్రమం తప్పకుండా ఖుర్ఆన్ కరీం పఠనం చేయాలి. తల్లిదండ్రులు ఇరువురు పవిత్ర ఖుర్ఆన్ పఠనం చేయువారు కావలెను. కేవలం మంచి పనులు చేయాలని సూచించడమే గాకుండా స్వయముగా మంచి పనులు చేసి చూపవలెను. తల్లిదండ్రులు నిజాన్ని మాట్లాడాలి. తప్పుడు మాటలను భరించకూడదు. మా తల్లిదండ్రులు నిజాన్ని మాట్లాడుతారు, నిజాన్ని ఇష్టపడుతారని పిల్లలకు తెలియాలి. అప్పుడే మీ నడవడికను పిల్లలు అనుసరిస్తుంటారు.

✿ మరొక బాలిక ఈ విధముగా ప్రశ్నించినది: చాలా ముస్లిమేతర ఆస్ట్రేలియన్‌లు ఇస్లాం మతము ఏ ధార్మిక సిద్ధాంతమును కల్గిలేదని, కేవలం ఒక సాంస్కృతి, సాంప్రదాయాలను ఆచరించు ధర్మమని భావిస్తుంటారు.

హుజూర్ అన్వర్ ఈ ప్రశ్నకు ఈ విధముగా సమాధానం ఇచ్చారు: మీరు వారికి పవిత్ర ఖుర్ఆన్‌ను చూపించండి. అందులో వందల సంఖ్యలో ధర్మ ప్రాతిపదికను గూర్చి సింద్ధాతములు కనిపిస్తుంటాయి. మానవ జీవితపు అన్ని కోణాలకు సంబంధించిన అంశాలన్నింటిని ఇస్లాం ధర్మము (8వ పేజీలో )

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz